తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

TELUGU JYOTHI

A Literary Magazine

from The Telugu Fine Arts Society, Inc.



TFAS
P.O. BOX 11104
NEW BRUNSWICK, NJ 08906

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit # 55
Somerset,NJ

MARCH 1992

Address Correction Requested

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY


**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*
Krishna Rao & Jayabharahi Korapati

# మళ్ళీ మొదటికే



"దివ్యా"!

ఆ గొంతు దివ్యకి పరిచితమే! వెనుతిరగలేదు. తడబడకుండా అడుగులు ముందుకు వేస్తోంది.

"దివ్యా ఐ లవ్ యూ" అన్న అల్లరి మూక నవ్వులు.

దివ్య అడుగులు తడబడ్డాయి. ధైర్యం కూడదీసుకుని నడుస్తోంది. ప్రతిరోజూ ఆ కాలేజీ ఆవరణలో జరిగే తతంగమే. అది ఆమె ప్రతి నిత్యమూ గమనిస్తూ ఆమెనెందుకు ఏడిపిస్తారూ? అందం ఆమె శాపమా?

* * *

ఫోటో స్టూడియో నుంచి బయట పడ్డ దివ్య ఇంటివైపు వడివడిగా నడుస్తోంది. మనసంతా కలతగా ఉంది. రోజూ ఆమెను అల్లరి పెడుతున్న ఆ మూక ఆమెను విడవడం లేదు. ముఖ్యంగా ఆ మదన్.

ఛీ..ఛీ..ఎవ్వరు చూసినా ఆమెలో ఏదో వెతుకుతున్నట్టే ఉంటాయి చూపులు. కసి కోపం మిళితమైన ఆ ముఖం రోషంతో ఎర్రబారింది.

"దివ్యా"

మళ్ళీ అదే పిలుపు. అదే గొంతు. అవే నవ్వులు.

ఏ రోడ్డున తగలడ్డా వీళ్ళే. ఇడియట్స్! పళ్ళు పటపట కొరికింది. వంటరిగా నడుస్తున్న ఆమె భుజంపై పడింది ఓ హస్తం. తల తిప్పి చూసింది.... కామంతో చూస్తున్న మదన్.

దివ్య ముఖం జేవురించుకు పోయింది. యవ్వన రక్తం మరిగి సలసల మంది. కళ్ళు ఎర్రనిప్పుల్లా మారాయి.

'యూ బ్రూట్!'... చెంపచెల్ మనిపించింది.

మదన్ అహం దెబ్బతింది. పగబట్టిన త్రాచులా బుస్సున లేచాడు. అప్పటికే కనుమరుగైంది తన కళ్ళను. ఆ సుకుమార హస్తంలో రక్తం స్తంభించి పోయేలా కొట్టే బలం ఉందనుకోలేదు. కళ్ళల్లో క్రోధం. శరీరంలోని ప్రతి అణువు పగతో మండిపోతోంది. పళ్ళు పటపట లాడించాడు. ఏదో నిర్ణయం తీసుకొని వెనుతిరిగాడు.

* * *

"ప్లీజ్" మదన్ కళ్ళు అర్థిస్తున్నాయి.

సారీ సర్ మీరెంత బతిమాలినా ఆ ఫోటో ఇవ్వడం జరుగదు. అందునా లేడీ ఫోటో.

నిరాశతో వెనుతిరిగిన మదన్‌కి ఫ్లాష్‌లా ఓ మెరుపు మెరిసింది. పర్సు తీసి వంద నోటు అందించాడు.

ఎథిక్స్ గాలి కెగిరిపోయాయ్!

నోటు ఒకరి చేతిలోకి, ఫోటో ఒకరి చేతిలోకి మారాయి. వెనుతిరగ బోయిన మదన్ మరో వంద కూడా తీసి అతని చెవిలో ఏదో రహస్యంగా చెప్పాడు.

అతను ఆ నోటందుకున్నాడు. మొహం ముడుచుకున్నా లోపల సంతోషం కుప్పించిన మొహంలో విరుస్తున్నా.

* * *

సర్,

నా చావుకు కారకుడు ఈ ఉత్తరానికి జతచేసిన ఫోటోలో మదన్ అనే కాముకుడు. తన రూమ్‌కి రమ్మన్నాడు. అలా రాని పక్షంలో ఈ ఫోటో అందరికీ చూపించి యాగీ చేస్తానన్నాడు. ఎన్నివిధాల బతిమిలాడాను. లాభం లేక పోయింది. అతని మూర్ఖత్వమే నన్ను ఉరివేయించింది. నిజానికి పై ఫోటో అతనితో కలిపి ఏనాడు తీయించుకోలేదు. ఆ ఫోటో అతనెలా సృష్టించాడో?

ప్లీజ్...అతన్ని అరెస్ట్ చేయండి. నాలాంటి కన్నెల జీవితాన్ని కాపాడండి.

—దివ్య.


పోలీస్ స్టేషన్ కొచ్చిన లేఖ అది.

* * *

కటకటాల నుంచి విడుదలయిన మదన్ ప్రవర్తనలో మార్పు లేదు. మళ్ళీ అదే గొంతు. అవే నవ్వులు. కాకపోతే పిలుపులు వేరు. కథ మళ్ళీ మొదటికే.

—ఏడిద ప్రసన్న లక్ష్మి.


Jewels India Jewels Inc.
Kohinoor Diamonds AT SAM & RAJ




The Trendsetters in diamond & gold jewellery
NUMBER ONE IN GOLD BUSINESS
24 KT. BANGLES
CHAINS AND KARA BARS & COINS
22 KT. JEWELRY
CORAL~JADE PEARLS ETC

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED
CLOSED TUESDAYS

In case of any problem, just tell us. We will make good your loss even after you return from India.
We Trust And Respect Your Word, Why Go Somewhere Else?
Do Not Settle For Less—Buy The Best
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

Great Gift Idea: For every religious gold coin you buy from us, we will donate some money to TANA or TFAS - Your Choice.


తె.క.వ. బహుమతి కార్టూను.

# తెలుగు జ్యోతి

************************
సంపుటి: 9 మార్చి 1992 సంచిక: 3
************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 423-4444

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 463-1066

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Krishnamraju Vegesna
(201) 316-2546

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీది బొమ్మ:

శివరాత్రి సందర్భంగా

## మా మాట


వచ్చేదే తెలుగు జ్యోతి నూరవ సంచిక. క్రొత్త పద్ధతిలో రూపొందించవలెనని అనుకొంటున్నాము. మీ సలహాలనందించండి.

సంగీతమూర్తి దినోత్సవం న్యూజెర్సీ లోని నూతన దేవాలయపు రంగస్థలములో మొట్టమొదటి సాంస్కృతిక కార్యక్రమముగా జరుగనున్నది. ఒకటిన్నర నెలలో సుమారు పది లక్షల డాలర్లు విరాళాలుగా సేకరించడం అనూహ్యమైన విషయం. ఇందుకు కారణభూతులైనవారి కందరకూ అభినందనలు. వారిలో మన సంఘసభ్యులు చాలామంది ఉండడం మనకందరకూ గర్వకారణం.

జూలై 3 –5, 1992 లలో తానా తరపున వాషింగ్టన్‌లో 4వ యువజన సమ్మేళనము జరుగబోతున్నది. అలాగే జూలై 1 – 5, 1993న మన ప్రాంతంలో తానా వారి ప్రపంచ తెలుగు సభలు, 9వ తానా తెలుగు సమ్మేళనము జరుగనున్నవి.

రానురానూ మన పత్రికకై ఇక్కడ నుండే కథలు, గేయాలు వస్తున్నాయి. అంటే మన కంప్యూటర్‌కు పని ఎక్కువయిందన్నమాట. ఖాళీగా వున్నప్పుడు సహాయం చేస్తారుగా. అట్టమీది బొమ్మకు రేఖా చిత్రాలు గానీ, పైంటింగ్స్‌గానీ పంపండి. ఇప్పటికింతే మరి.

......కి.ర.



## విషయ సూచిక


1. మళ్ళీ మొదటికే...కథ...ఏడిద ప్రసన్నలక్ష్మి ..................3
2. మామాట ..........................................4
3. త్రిమూర్తి ఉత్సవం, ఉగాది వేడుకలు.........................5
4 మథనం....బహుమతి కథ...జె. స్వర్ణలత ........................6,7
5. 20 Questions of the month....K.V. Rao ..........9
6. ఆడపిల్ల–ఆత్మగౌరవం..బహుమతి కథ..వడ్లమూడి దుర్గాంబ .....10,11
7. సువాసినీ పూజ..కథ..కె. వరలక్ష్మి.............13,14,15,17
8. మ–న–సా..తృళ్ళిపడకే...కథ..దాక్షాయణి పురిణి ............16,17
9. ప్రసవ వేదన..గేయం..ధనికొండ వెంకటేశ్వరి....................17
10. నారద నారీయం..కథ....పాలాని సోమరాజు ....................19
11. ఆరుద్ర..(3)....వ్యాసం...పార్వతి .........................20,21
12. From the President .............................21
13. ఆస్తి...కథ...గరిగిపాటి అరుణకుమార్ ................23,24,25
14. అటూ – ఇటూ...కథ....చెందూ.............................27
15. స్త్రీల రాజకీయము ... గేయం... చలపతి మానికొండ ........27
16. గుండెకోట రహస్యం...గేయం..కనక ప్రసాద్ ..................29
17. కన్నుల నేల ఇచ్చితివి..గేయం...కనమలూరు వెంకటశివయ్య ......29
18. అమెరికన్.....గేయం....పిప్పళ్ళ సూర్యప్రకాశరావు..............29
19. Matrimonials .....................................31
20. తిరపతి లడ్డు....కథ....జి. సీతారామ .....................32,33
21. TFAS application form.............................35
22. Answers to 20 Questions.... K.V. Rao ........37
23. Question of the Month...K.V. Rao.............37



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==================================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**************************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines. - TFAS & TJ Committees

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
in cooperation with the
**TELUGU CULTURAL CENTER**
cordially invites you to celebrate
**SANGEETA MURTHY TRAYA DINOTSAVAM**
(in honor of Sarvasri Thyagaraja,
Syama Sastri, Muthuswamy Dikshitar)
ON MARCH 14, 1992, SATURDAY, AT 8.30 AM
Sri Venkateswara Temple & Cultural Center
780 Old Road, Bridgewater, NJ 08807
Program

08.30 - 09.00 AM - Pooja
09.00 - 10.15 AM - Group Singing of Kritis of Trinity
10.15 - 12.00 PM - Music by Children
12.00 - 12.30 PM - Vocal by Mr.Anup Kauta with violin by Mrs. Radhika Mani & Mridangam by Prakash Rao
12.30 - 01.00 PM - Lunch
01.00 - 05.30 PM - Music by Chidren & Adults
05.30 - 06.30 PM - Violin by Mrs. Vijayalakshmi Voleti with Mr. Prakash Rao on Mridangam

Dirns: Rte 287 North to Exit 18A to 202/206 South
Rte 287 South to Exit 18 to 202/206 South
On 202/206 South, after 4th light, first right onto Old Farm Road. Temple is on left.

**TELUGU FINE ARTS SOCIETY**
with pomp and pride celebrates
ANGEERASA UGADI DAY
at New Brunswick High School
Livingston Ave. New Brunswick, NJ 08901
on APRIL 4, 1992, SATURDAY, at 5.00 PM

Program: 5.00 - 6.30 PM Delicious Dinner
6.30 - 7.00 PM Business Meeting
7.30 - 9.30 PM Variety Entertainment with Play, Dance & Songs

Those interested in participating in the above program, please contact (till Mar 14, 1992), Dr. Sanyasi Raju Kalidindi (908) 463-1066, Dr. Murty Bhavaraju (201) 334-4586 or Dr. K.V. Rao (718) 886-4647.
Your participation is appreciated.

**Directions to New Brunswick High School : 1. BQE 278 W. to 440 S. to 287 N. to 1 S.*, 2. NJTP to Exit 9 to 18 N. to 1 S.*, 3. GSP S. to Exit 130 to 1 S.*, 4. GSP N. to 287 N. to 1 S.***
***Rt. 1 South or North to Livingston Ave. Exit in New Brunswick (Rte. 26 North) - After third light find school 1/4 mile on the left.**

**International Foundation for Vedic Education, USA**
P.O. Box 318, Rahway, NJ 07065
Phone: (908) 396-VEDA, Fax: (908) 396-0574

Cordially Invites you

to the Inauguration of the Foundation on Saturday, March 28, 1992, at 8.30 AM in the Ukranian Conference & Cultural Center, Somerset, NJ 08873.

8.30 AM- 9.15 AM - Welcome
9.15 AM- 9.30 AM - Coffee Break
9.30 AM-12.30 PM - Guest Speakers including US Senators, Members of the House of Representatives Ambassadors from India, Nepal, USA
12.30 PM - Vedic Recitation
12.50 PM- 2.00 PM - Tattiriya Upanishad Recitation Release of "Amaravani"
2.15 PM- 3.00 PM - Meeting of Board of Trustees
3.00 PM- 3.15 PM - Coffee Break
3.15 PM- 4.00 PM - Classical Music
4.00 PM- 6.00 PM - Mohini Attam
6.00 PM- 6.20 PM - Mantrapushpam
6.25 PM- 6.30 PM - Vote of Thanks

**All are invited to attend and participipte**

కారే రాజులు ? రాజ్యముల్ గలుగవే ?
గర్వోన్నతిం బొందరే ?
వా రేరీ ? సిరి మూట గట్టుకొని పో
వంజాలిరే ? భూమిపైఁ
బే రైనం గలదే? శిబిప్రముఖులుం
బ్రీతిన్ యశఃకాము లై
యీరే కోర్కులు ? వారలన్ మఱచిరే
యిక్కాలమున్ ? భార్గవా !

బలిచక్రవర్తి యశస్వి. రాక్షసరాజైనా సత్యమూర్తి. తనువునశ్వరతను, సిరుల అస్థిరతను ఎరిగిన జ్ఞాని. అందుకే శుక్రాచార్యుల వక్రనీతికి సూటిగా బదులు చెప్పగలిగినాడు. 'పలికి బొంకడం కంటె పాపం లే' దన్నాడు. ఎందరెందరో రాజు లున్నారు. ఎన్నెన్నో రాజ్యా లేలినారు. ఉన్నంతకాలం మిడిసిపడ్డారు. ఏమైంది చివరికి ? పోయేటప్పుడు కూడబెట్టుకొన్న సిరి మూటగట్టుకొని పోలేదు. భూమిపై వారిపేరైనా మిగుల లేదు. కాని, శిబిచక్రవర్తిలాంటి కొందరు ధర్మజ్ఞు లున్నారు. వారు అన్యులకొరకు ఆత్మార్పణం చేసుకొన్నవారు. అన్ని కాలాలకూ చెన్ను చెదరని కీర్తి వారిది. వారు నడచిన పుణ్యపథమే తనది.

ఈ పద్యానికి ఎనలేనిసొగసు ఎత్తుగడ. రాజు లుండిరి, రాజ్యము లేలిరి - అన్న ధోరణిలో ఎత్తుకుంటే ఈ పద్యాని కింత బిగువు వచ్చేది కాదు. ఒట్టివచనంలో వట్టిపోయేది. 'కారే రాజులు' అని క్రియతో ప్రారంభించడం వాక్యవక్రత. వక్రతలోనే కదా కవిత్వం తొంగిచూసేది! అందుకే ఈపద్యం పదుగురికి పట్టువడింది.

'కారే', 'వారేరీ', 'పేరైనన్' అంటూ ప్రాసస్థానంలో జంగ సాచి సాగిపోయిన మూడుముక్తాయింపులవల్ల ఈ పద్యం మరింత హృద్యంగా తయారైంది. ఈ పద్యంలో మిగతామాటల్ని మరచిపోయినా ఈ మూడుమాటలు విధిగా గుర్తుంటాయి. ఈగుర్తే పోతన్నకీర్తికి మూలరహస్యం.

'సిరిమూట గట్టుకొనిపోవడం' తరతరాలుగా మిగిలిపోయిన నుడికారం. ఇప్పటికీ వాడుకలో ఉన్న పలుకుబడి ఇది. నాడు వాడుకలో ఉన్నమాట పోతన్నకృతి కెక్కిందో, పోతన్న వాడడంవల్ల ఈనుడికారం నేటివ్యవహారంలో వాని కెక్కిందో!... ఏమో మరి!

# మథనం

— జె. స్వర్ణలత

"నెమ్మదిగా దిగండి."

"నా సంగతి సరేలే. ముందు నువ్వు జాగ్రత్త"

"అబ్బాయి లేచేవరకు వుంటే బావుండేది."

" ... ... "

"హమ్మయ్య దిగాం. ఏం అపార్ట్‌మెంట్‌లో ఏమో!"

"ఈ క్రింద అంతస్థంతా ఖాళీగా పార్కింగ్ ప్లేస్‌కి వదిలేశారు. మన పెద్దాడి కారదుగో తెల్ల కారు.

ఆ కారు అద్దాలు చూశావా? లోపలివాళ్ళు బైటకి కనపడరు కాని బైటవాళ్ళు వాళ్ళకి కనబడతారు."

"అలాగా ఏమిటో చిత్రాలు!" అపురూపంగా తాకారు అద్దాల్ని తడిమి, తన చేతుల దుమ్ము అంటుకోవడంతో నొచ్చుకుంటూ పమిటె చెంగుతో తుడిచింది జగదాంబ.

"లిఫ్ట్ వస్తుందటలే. అప్పుడింత హైరానా వుండదు. ఇక్కడ అంగుళం నేల కూడా బంగారమే అనుకో. పోష్ లొకాలిటీ. ఫర్లాంగు దూరంలో బీచ్. ఇక్కడ అపార్ట్‌మెంట్ కొనుక్కుని మన పెద్దాడు మంచి పని చేశాడు" అన్నారు రాఘవరావుగారు.

"అబ్బ... ఎంత హాయిగా వుందో! చల్లటిగాలి వేసం కాలంలో రోడ్డు వారగా మంచమేసుకుని, పడుకుంటే తెల్లారేవరకు మెలుకువ వుండదు."


"ఇదేం మన వూరనుకుంటున్నావా? సిటీ. అందులోనూ ఇక్కడ ఏసీల్లో పడుకుంటారు తప్పితే వడి రోడ్ల మీద మంచాలు వాల్చరు."

జగదాంబ సిగ్గు పడింది.

"ఏంటండీ. ఈ రోడ్డు? కొండెక్కినట్టుంది. కాళ్ళు లాక్కుపోతున్నాయి. రిక్షాలు కనబడడం లేదు."

"ఇక్కడంతేనే. ఆటోలు, రిక్షాలు ఇక్కడెందుకుంటాయి? అందరికీ కార్లేనాయె!"

జగదాంబ రొప్పుతోంది. ఆవిడకసలే హై బీపి స్థూలకాయం. పెద్ద వయస్సు. ఇంట్లో పనే గట్టిగా గంట చేస్తే రెండు గంటలు పడకేస్తుంది. అలాం



"నిజం సుమండీ..."

ఇద్దరూ గేటు దాటి రోడ్డు మీదకి వచ్చారు. రోడ్డు కటూ, ఇటూ వాలా అంతస్థులున్న భవనాలు, గేట్ల దగ్గర గూర్ఖాలు.

పది ని॥ నడక. ప్రాణాలు తోడేస్తున్నట్టుగా వుంది. శ్రమకి తట్టుకోలేని బలహీనమైన ఆరోగ్యం కావడంతో ఇంట్లోంచి అడుగు బైట పెట్టడానికి సాహసించదావిడ. కొడుకు గృహ ప్రవేశం కావ

డంతో తప్పనిసరై వచ్చింది. రావడం బాగానే జరిగింది. కాని వెళ్ళేటప్పుడు?

కావడానికి కన్నకొడుకే. కాని ఏదో దూరం. అదెందుకొచ్చిందో వాళ్ళకే తెలియదు. కష్టపడి, చదువు చెప్పించి ప్రయోజకుడ్ని చేశారు. పెద్ద కట్నంతో కోడలు వచ్చింది. ఆవిడకి వీళ్ళ పోకడ గిట్టదు. ఆమె నమసరిస్తూ కొడుకు ఇక్కడికి రెండు రోజుల క్రితం వచ్చారు. ఆ ఇంట్లో వాళ్ళ స్థానమేమిటో వాళ్ళకే అర్థం కానంత హడావుడి. అనుభవం ఇచ్చిన జ్ఞానంతో ఏదో చెప్పబోతారు. సలహాలివ్వబోతారు. ఎవరూ వినరు. పెద్దరికం మాటటుంచి ఓ ఆప్యాయత, అభిమానం లేవు.

అంతా ముక్కుబడి వ్యవహారం. రిటైరైన రాఘవరావుగారికి... వస్తున్న కొద్ది పెన్షన్ మీద జీవితం వెళ్ళబుచ్చుతున్నఆయనకి ఈ ప్రయాణం ఖర్చులు కూడా భారమైనవే. ఆ మాట అటుంచి వయసు భారం. కాలూ కాలూ కొట్టుకుంటూ... అంత దూరం కష్టపడి వచ్చిన వాళ్ళని కనీసం రైల్వే స్టేషన్ వరకూనైనా దింపాలని ఇంగితం లేని కొడుకు. తెగ తిరిగి, అలిసి, సొలసి నిద్రపోతున్న మాట నిజమే. అయితే రాత్రి భోజనాలైన తరువాత "ఇక మేము వెళ్తాంరా" అంటే "ఊ" అన్నాడు.

"తెల్లారగట్లే బయల్దేరతాం" అంటే తలూపడు తప్పితే, "నన్ను లేపండి. మిమ్మల్ని దిగబెడతాను" అన్న ముక్క అనలేదు.

జగదాంబ మనసు నొచ్చుకుంది. కాని నోరు తెరచి ఎలా అడగాలో అర్థం కాలేదు. బెత్తెడు జరీ అంచు పట్టుచీర, ఒంటి నిండా నగలు దిగేసుకున్న, వియ్యపురాలు. తాంబూలం నములుతూ అదోలా చూస్తోంది. ఆ చూపులో ఏదో ఎకసెక్కం.

భార్య పడుతున్న బాధని మరిపించడానికి అన్నారు రాఘవరావుగరారు "అబ్బాయీ, కోడలూ పీటల మీద పక్కపక్కన కూర్చుంటే నా దిష్టే తగుల్తుందనుకున్నాను. లక్షణంగా వున్నారు. పిల్లలు బంగారబొమ్మలు."

అంత హైరానాలోను జగదాంబ మొహం నిండా ఆనందం అలుముకుంది.

"నిజం సుమండీ"

"అబ్బాయికి తొందర్లో ప్రమోషన్ వస్తుందట"

"ఆవిడ మొహం నిండా ఇంకా ఇంకా ఆనందం.

రాఘవరావుగారి క్కూడా అలుపొచ్చేస్తుంది. ఆయన మొహం చిట్లిస్తుంటే, "మాత్రలు వేసుకుంటున్నారా? లేదా? మాయదారి షుగరు. నేనే పూనుకుని కాస్త ఉప్మా కలియబెట్టేస్తే పోయేదేమో! మీకసలు ఉదయమే ఏదో ఒకటి తిని తీరాలాయె... అది సరేగానీండి. కోడలు చంద్రహారం, వడ్డాణం పెట్టుకుని లక్ష్మీదేవిలా వుంది కదండీ" రొప్పుతోందావిడ. అయినా ఇద్దరి మొహాల్లోనూ శారీరక బాధని మరిపిస్తూ కొడుకు భోగభాగ్యాల్ని తలుచుకోవడంవల్ల కలిగిన ఆనందం.

"హమ్మయ్య... మెరకెక్కి దిగాం. రోడ్డొచ్చింది. రిక్షాలేవీ లేవు. టాక్సీ మాట్లాడకూడదటండీ."

"బోల్డడుగుతారే. మనదంతా బొటాబొటీ వ్యవహారమాయె. ఓపిక తెచ్చుకుని నాలుగడుగులు వెయ్యి. కాస్త దూరంలో బస్‌స్టాప్ వున్నట్టు గుర్తు. సిటీ బస్ ఎక్కుదాం."

జగదాంబ బాధని పళ్ళ బిగువున అణచుకుంటోంది. మహానిస్త్రాణగా వుంది. తెల్లారుతూనే కాఫీ తాగే అలవాటు. ప్రాణం కొట్టుకుపోతోంది. కనుచూపు మేరా టీ బడ్డీల్లాంటివేమీ కనబడడం లేదు.


నడుస్తూనే వున్నారిద్దరూ. బాధని మర్చిపోవడానికి కొడుకు వైభవం గురించి ముచ్చట్లు చెప్పుకుంటూ. ఆఖరికి ఎడారిలో ఒయాసిస్‌లా బస్ స్టాప్ వచ్చింది.

సిమెంట్ బెంచీ మీద నిస్సత్తువగా కూలబడ్డారిద్దరూ. జగదాంబ తన కన్నీళ్ళని భర్తకి కనబడనియ్యకుండా సముద్రం వైపు చూస్తున్నట్టు నటిస్తుంటే తన చెమ్మగిల్లిన కళ్ళని భార్య కంటపడనివ్వకుండా రోడ్డు చివరకి చూస్తున్నారు రాఘవరావుగారు. తమ వెలితిని, బాధని దాచుకునే ప్రయత్నాలు.

అమృతం కోసం మధిస్తే హాలాహలం పుట్టింది. ఇంతవరకూ తెలిసిందే. ఆ తర్వాతనే అంతకన్నా దయనీయమైనది. ఆ విషాన్ని మింగలేక మింగుతూనే, అమృతం ఆరగిస్తున్నట్టు నటించడం దయనీయమే కాదు, విషం మింగడం కన్నా విషాదకరం! ●


## IBM Compatible Computers

For Home, School or Business



### Prices for typical configurations

| | 386SX/16MHz | 386/33MHz (64k cache) | 486/33MHz (64k cache) |
|---|---|---|---|
| RAM | 2MB | 4MB | 4MB |
| Floppy Drive | 1.2 & 1.44MB | 1.2 & 1.44MB | 1.2 & 1.44MB |
| Hard Drive | 40MB | 120MB | 120MB |
| Color VGA Mon. | 1024X768 | 1024X768 | 1024X768 |
| VGA Card | 16 bit/1MB | 16bit/1MB | 16bit/1MB |
| Keyboard | 101 Key | 101 Key | 101 Key |
| I/O Ports | 2SP, 1PP | 2SP, 1PP | 2SP, 1PP |
| PRICE | $1230 | $1699 | $2095 |

DOS 5.0, Windows 3.0, And Mouse - Add $100

Call for other configurations; other brand names - AST, Compaq, Toshiba: Desktops and Laptops

VLM Computer Electronics
10 Park Place, Morristown, NJ 07960
(201) 267-3268, (800) 338-3268
FAX (201) 539-8032

# SUNIL V. KOPPAR

(Certified Public Accountant)
(New York & New Jersey)

* Accounting Services for New & Established Business
* Tax Services - Planning, Return Preparation for Businesses & Individuals, Representation in Tax Audits
* Financial Statement Preparation & Certification
* Computer Accounting System - Installation, Training & Support
* Top Notch Experience, Quality Service, Competitive Rates

**Please Call: (908) 679-0479**



## Livingston Pediatrics

(Limited to infants children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901

(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816

(908) 238-6644

**Weekend and Evening Hours Available**



YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

# PACIFIC CONTRACTS, INC

* **Imports/Exports**
* **Offshore Manufacturing**
* **Offshore Film Production**

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**



# KAMALA

*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

************************************************

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

************************************************

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**

UPS Shipped on Mail Orders

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions on one subject and provides answers elsewhere in this issue.
This month's subject is RABBITS AND HARES.
As you know, rabbits and hares are the most hunted creatures on earth and are prime targets for carnivores, large birds and of course, the two-legged hunters. On one side, man has domesticated them and have them as pets; on the other side, intenisve hunting and harvesting have made them extremely nervous and alert and have cut their life expectancy to less than a year ! Their survival as a species therefore depends on their fecundity !
And here are the questions :

1. To what groups the hares and rabbits belong, genetically?
2. What is the difference between hares and rabbits?
3. Rabbits are known for their fast reproduction. How fast?
4. What is the largest pet littres ever known of hares and rabbits?
5. Which is the commonest breed of domesticated rabbit?
6. Which is the heaviest domesticated rabbit ever known?
7. How long do rabbits and hares live in protected environment?
8. How do newborns of rabbits and hares differ?
9. Wild hares and rabbits can die of shock when caught- True or false?
10. How are pikas related to rabbits?
11. What do rabbits and hares eat?
12. How do hares/rabbits manage their food in winter?
13. Do hares/rabbits hibernate?
14. What is a jackrabbit?
15. How fast can a jackrabbit run? How far can they leap?
16. Who are the natural enemies of rabbits/hares?
17. Why is snowshoe hare called varying hare?
18. What is the greatest altitude where hares/rabbits can be found?
19. How best is the hide of rabbits/hares used?
20. Rabbits and hares are native to all continents except ...?

Answers on page number...37

**SKYLINE**
**INTERNATIONAL TRAVEL CORPORATION**
307 East 44th Street, Suite 514
New York, NY 10017

**LOW FARES GUARANTEED TO ANY DESTINATION WORLDWIDE**
**ESPECIALLY TO THE INDIAN SUBCONTINENT**

For More Information Please Call:
Mr. Vivian Rodrigues, President
Or Mel
Or Nick

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370
Fax: (212) 573-9012

Member of IATA

1992 న్యూజెర్సీ తెలుగు కళాసమితి వారి కథల పోటీలో రూ. 200/-లు బహుమతి పొందిన కథ

# ఆడపిల్ల — ఆత్మగౌరవం



— వడ్లమూడి దుర్గాంబ

“ఛీ! ఛీ! మిమ్మల్ని నమ్ముకుని ఇంతదూరం రావడం నాదే బుద్ధి తక్కువ.

ఈ విషయం ముందే లెటర్ రాస్తే అసలు రాకపోదును గదా! ‘మా పుట్టింటి వారికి గతిలేదు. అదేదో మీరే చేసెయ్యండి’ అని మా అత్తగార్నే బతిమాలుకునే దాన్ని...”

ప్రవాహంలా సాగిపోతోంది కస్తూరి వాగ్ధోరణి. “అది కాదమ్మా కొంచెం నిదానంగా విను తల్లీ...” రామచంద్రయ్య నిదానంగా బుజ్జగిస్తున్నట్టుగా అన్నాడు. కూతురి మాటలు ఆయన మనసుని ముళ్ళలా గాయపరుస్తున్నాయి.

“కస్తూరీ! డబ్బుంటే మీ నాన్నగారెప్పుడన్నా నీ ముచ్చట కాదన్నారా! ఆయనకి నువ్వంటే ఎంత ప్రాణమో నీకు తెలీదా! అన్నీ తెలిసిన దానివి. చదువుకున్న దానివి. ఆ మాత్రం అర్థం చేసుకోకపోతే ఎలాగమ్మా ...” తల్లి అనునయంగా చెబుతోంది. తల్లీ దండ్రీ తనను శాంత పరిచేందుకు ప్రయత్నించిన కొద్దీ కస్తూరిలో కోపం తారాస్థాయి చేరుకుంటోంది. ఇక తాము మాట్లాడితే ఇంకేం వినవలసి వస్తుందోనని భయపడి మౌనంగా నిలబడి చూస్తున్నారు కస్తూరి అన్నా వదినా.

కస్తూరికి ఇద్దరే ఆడపిల్లలు. పైగా కవల పిల్లలు. వాళ్ళకి పన్నెండో ఏడు రావడంతో సంప్రదాయం ప్రకారం పుట్టింట్లో ఓణీ వేయించి తీసికెళ్ళేందుకు - మూడు రోజుల క్రితమే పిల్లల్ని తీసుకుని దిగింది కస్తూరి.

కస్తూరి తమకి ఒక్కటే కూతురు - ఆమెకి ఇద్దరే ఆడపిల్లలు - పైగా కస్తూరి అత్తగారు బాగా వున్నవాళ్ళు - ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని - ఈ సందర్భంగా పిల్లలకీ, కస్తూరికీ పట్టు బట్టలు పెట్టాలని ఎప్పట్నించో అనుకుంటున్నారు రామచంద్రయ్య దంపతులు. కానీ అనుకోకుండా ఈ సంవత్సరం - పంటలు సరిగ్గా చేతికి రాకపోవడం - కస్తూరి అన్న కొడుకులిద్దరూ వేరే వూళ్ళలో కాలేజీల్లో చేరాల్సి రావడం మూలాన కస్తూరి ముచ్చట తీర్చేందుకు శక్తి లేకపోయింది రామచంద్రయ్యకి.

“పట్టుబట్టలు వచ్చే ఏడు పెడతాను. ఈ పని జరిగిపోడానికి ఏదో మామూలు బట్టలు కట్టు కెళ్ళమ్మా” అని ఆయన అడిగినందుకు కస్తూరి చేస్తోన్న రాద్ధాంతం ఇది!

ఆమెకి లోపలినుంచి కోపం, ఉక్రోషం, ఆవేశం తన్నుకొస్తున్నాయి. రేప్పొద్దున తోడి కోడళ్ళ ముందు తనెలా తల ఎత్తుకోవాలి? అత్తగారింట్లో తన పరువూ-మర్యాదా-ఆత్మగౌరవం-ఇవన్నీ ఏం కావాలి? ఆడపిల్ల అయినందుకు తనకు పుట్టింట్లోనే చిన్న చూపు! ఇక అత్తగారింట్లో

ఆత్మగౌరవం గురించి ఆలోచించడం ఎందుకు?

కస్తూరి మౌనం అందర్నీ బాధిస్తోంది.

"కస్తూరీ! అలా కోపం తెచ్చుకోకమ్మా! నాన్నగానీ, నేనుగానీ ఎప్పుడైనా నువ్వడిగింది కాదన్నామా? ఏదో పరిస్థితులు ఇలా వచ్చాయి. పైగా నీ మేనల్లుళ్ళిద్దరూ పై చదువులకి వెళ్ళాల్సి రావడం ... చదువుకున్న దానికి ఆ మాత్రం అర్థం చేసుకోలేకపోతే ఎలాగమ్మా..." కస్తూరి అన్న నిదానంగా నచ్చచెబుతున్నాడు. అతను చదువుకోలేదు. చిన్నప్పట్నించి తండ్రికి పొలం పనుల్లో సాయం చేస్తూ చెల్లెల్ని చదివించాడు.

కస్సుమంది కస్తూరి మళ్ళీ.

"అవును చదివించారు! ఆడపిల్లని చదివించగానే అన్ని సమానత్వాలూ ఇచ్చేసినట్టు మాట్లాడతారు. డబ్బుల్లేవని నీ కొడుకుల చదువులాగినయ్యా - నా పిల్లలకి జరగాల్సిన ముచ్చట ఆగుతోందిగానీ - రేప్పొద్దున ఆస్తంతా నువ్వొక్కడివేగా అనుభవించేది. నేనెప్పుడన్నా ఓ జాకెట్ ముక్క, చీరా పట్టుకెళ్ళేదాన్నే గాని నీతో సమానంగా ఆస్తిలో వాటాకొస్తున్నానా... ఆడపిల్లననేగా మీకందరికీ ఇంత చులకన?"

కస్తూరి అన్న తెల్లబోయాడు. ఆమె అలా మాట్లాడుతుందని అనుకోలేదు అతను. ఆస్తంతా తనే అనుభవిస్తున్నాడట - నిజానికి - కస్తూరి చదువుకీ, పెళ్ళికీ అయిన ఖర్చులో సగం కూడా వుండదు - తనకి మిగిలిన ఆస్తి. ఇక ఆమెతో మాట్లాడ్డం అనవసరం అన్నట్టుగా అక్కడ్నించి వెళ్ళిపోయాడతను.

"రేపు వెళ్ళిపోతాను నేను" వున్నట్టుండి అంది కస్తూరి. ఎవ్వరూ మాట్లాడలేదు....

మాట్లాడినా ప్రయోజనం వుండదని అందరికీ తెలుసు. ఇల్లంతా స్తబ్దం అయిపోయింది.

కూతురు వెళ్ళే వేళకి ఏమైనా పిండి వంటలన్నా చేయాలని హడావుడి మొదలుపెట్టింది కస్తూరి తల్లి రామలక్ష్మి. తమ పాలేరు భార్య సావిత్రీ, ఆమె కూతురు సీత వచ్చారు పనుల్లో సాయం చెయ్యడానికి. కస్తూరి ముభావంగానే ఇంట్లో తిరుగుతోంది. పిల్లల్ని కూడా తాతయ్యా అమ్మమ్మ దగ్గరకి వెళ్ళనివ్వడం లేదామె.

ఆ సాయంత్రం కస్తూరి పెరట్లో నూతి పట్టె మీద కూర్చుని పిల్లలకి జడలు వేస్తోంది. కొంచెం అవతలగా సీత పిండి కొడుతోంది. వాళ్ళమ్మ జల్లెడ పడుతోంది. సీతకి కూడా ఈ మధ్యే పెళ్ళయింది. 'ఇంత చదువుకున్నదాన్ని, స్త్రీ స్వేచ్ఛా సమానత్వాల గురించి పూర్తి అవగాహన వున్నదాన్ని - నాకే పుట్టింట్లో గౌరవం లభించడం లేదు. ఇక ఇలాంటి చదువూ సంధ్యా లేని ఆడపిల్లల గతేంటి?...' సీతని చూసి అనుకుంటోంది కస్తూరి.

"ఏమ్మా అమ్మాయిగారు అప్పుడే వెళ్ళిపోతున్నారు?" సావిత్రి అడిగింది. రామలక్ష్మి ఉలిక్కిపడింది. "ఏం లేదు! అల్లుడుగారు అర్జంటుగా ఏదో వూరు వెళ్ళాలంట. రమ్మని టెలిగ్రాం ఇస్తేనూ ..." అని అసలు విషయం దాటేస్తూ "అవునే సావిత్రీ సీతకి పెళ్ళి చేశావు. అది పుట్టినకాడ్నించీ కష్టపడుతూనే వుంది. ఆ అత్తింట్లో ఏం సుఖపడుతుందో ఏమో! నాలుగు రోజులు హాయిగా గడపడానికొస్తే దానిచేత అడ్డమైన చాకిరీ చేయిస్తావేమిటే! నేను చూస్తూనే వున్నా - అది వచ్చిన కాడ్నించి పన్లోకి వెళ్తూనే వుంది" తన కూతురి గురించిన మాట మార్చి సావిత్రి కూతురి గురించి అడుగుతోంది రామలక్ష్మి.

"బాగుందమ్మా! దానిని పనిచెయ్యమని మేమంటామా! చూసినోళ్ళిలాగే అనుకుంటారు. మరి ..." రామలక్ష్మి, కస్తూరీ కూడా ఆశ్చర్యపోయారు సావిత్రి మాటలకి. "మరి నీకేం రోగమే - హాయిగా తిని కూర్చోక -" రామలక్ష్మి కొంచెం నవ్వుతూ అంది. సీత పిండి కొట్టడం ఆపింది. ఆమె చేతిలోంచి రోకలి సావిత్రి అందుకుంది. "అళ్ళకోసం గాదమ్మా! నా కోసం నేనెళ్తున్నా కూలికి -" సీత మాటలు అర్థం కాలేదు తల్లీకూతుళ్ళిద్దరికీ.

"మేం ఒక్క చీరా రవికా కూడా కొనిపెట్టలేనోళ్ళమన్నట్టు - ఈ నాల్గు రోజులు కష్టపడి తన డబ్బుతో తనే కొనుక్కెళ్తదంటమ్మా - చీరా రైకా -" కొంచెం నిష్ఠూరంగా చెప్పింది సావిత్రి.

"అది గాదమ్మా! ఇప్పుడు నా కోసం ఆళ్ళు వందో రెండొందలో ఖర్చు పెడతారు. వద్దంటే వినరు. అదే నా ఖర్చుకి నేనే సంపాదించుకుంటే, నాకు పెట్టే డబ్బుల్తో నెల రోజులు కూర్చుని తినొచ్చు మా అమ్మా, అయ్యా. పుట్టింటి నుంచీ కోక కట్టుకు రాకపోతే మా అత్తా మామా ఆడబిడ్డలు అందరూ చిన్న చూపు చూస్తారు. నన్నంటే బాధ లేదు. మీ అమ్మా అయ్యా గతిలేనోళ్ళని ఆళ్ళని కూడా తిడతారు. అందికే ఈ నెల రోజులు ఓపినంత కష్టం జేసుకుని నేనే జత కోకలు కొనుక్కెళ్తాను..." సీత చెప్పడం ఆపింది.

కస్తూరి తెల్లబోయింది. ఆమెలో అంత వరకూ పౌరుషాన్ని రెచ్చగొడుతున్న 'ఆత్మగౌరవం' కొత్త అర్థంలో కనబడుతోంది. తల్లిదండ్రుల్ని పీడించుకు తిని తన ఆత్మగౌరవం కాపాడుకోవాలనుకుంటోంది తను. కానీ సీత? ఆత్మగౌరవం అనే పెద్ద మాటకి అర్థం తెలియకపోయినా - తల్లిదండ్రులకు భారం కాకుండా తన గౌరవం - పుట్టింటి గౌరవం నిలబెట్టుకుంటోంది ...! సీత జల్లెడ పడుతున్న పిండిలా కస్తూరి ఆలోచనలు మెత్తగా - తెల్లగా - స్వచ్ఛంగా సాగుతున్నాయి.

☆

---

భాగవతము దెలిసి పలుకుట చిత్రంబు
శూలికైనఁ దమ్మిచూలికైన
విబుధజనులవలన విన్నంత కన్నంత
తెలియవచ్చినంత తేటపఱుతు.

Pure Kanjeevaram SILK SAREES

NEW ARRIVALS

VARIETIES COLORS

Bargavi Sundararajan

Phone : (908) 819-0773
Fax (908) 985-4799

CALL RAO AND UDESHI ASSOCIATES

FOR

LIFE INSURANCE

HEALTH INSURANCE

CHILDREN EDUCATION

DISABILITY INSURANCE

MORTGAGE INSURANCE

CALL RAO AT (908)-238-4458

UDESHI AT (908)-297-5908

FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.


SHEARSON LEHMAN BROTHERS

AMERICAN EXPRESS

CALL: 1 (800) 457-5646

FOR OUR SPEC[illegible] PORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.



**పాత బ్రిడ్జిమీంచి ట్రెయినేదో కూత వేసుకుంటూ పోతోంది. కోటిలింగాలరేవు పుష్కరాల కోసం ముస్తాబు చేసుకుంటోంది. తొమ్మిది గంటలకే ఎండ నెత్తి మాడుస్తోంది.**

# సువాసినీ పూజ

– కె.వరలక్ష్మి

పొద్దున్ననగా నీళ్లల్లో దిగిన పిల్లలు ఇంకా ఈతలు కొడుతూనే వున్నారు. ఒకళ్లో ఇద్దరో ఇంక చాలనుకుని ఒడ్డుకొచ్చినా, అప్పడప్పడే వేడెక్కుతున్న ఇసకలో నాలుగడుగులు నడిచి, మెట్ల అంచుల వరకూ వచ్చాక మనసు మార్చుకుని వెనక్కి పరుగెట్టి, మళ్లీ నీళ్లల్లో దుముకుతున్నారు. గోదావరి తల్లి ఒడిలో ఎంత ఆడుకున్నా తనివి తీరడం లేదు వాళ్లకి.

రావి చెట్టుమీది కాకులు వుండుండి అరుస్తున్నై. ఒడ్డున ఎవరిదో పిండప్రదాన కార్యక్రమం జరుగుతోంది. ఎప్పడు పిలుస్తారా అని ఎదురుచూస్తున్నట్టు వాటి అరుపుల్లో ఆత్రుత ధ్వనిస్తోంది.

ఇంకా ఎవరైనా వస్తారేమోనని. ఆశతో కొంతా, ఇరుకు గర్భగుడిలో ఉక్కపోత భరించలేక కొంతా మాటిమాటికీ మండపంలోకొచ్చి, తడి తుండుగుడ్డతో చంకల్లోనూ, వీపుమీదా తుడుచుకుని మళ్లీ లోపలికి పోతున్నాడు పూజారి కుర్రాడు. ఉదయం గుడి తలుపు తెరవడానికి గోదాట్లో మునిగే ముందు సగం కాల్చుకుని దాచుకున్న చార్మినార్ సిగరెట్టు పీక చెట్టు తొర్రలోంచి తొంగి చూస్తూ, వాడి పళ్లని జివ్వుమనిపిస్తోంది. ఆ విషయం మరచిపోడానికన్నట్టు ఇటు తిరిగి, చెంబు పక్కన పెట్టుకుని మెట్లమీద ఒంటరిగా కూర్చున్న పొట్టి జోగయ్య పంతుల్ని పలకరించేడు. "ఏం మావా! ఏవిటి సంగతి? ఈ వేళ గిరాకీలేం తగల్లేదా?" జోగయ్య వీడి పలకరింతకి ఓసారి పళ్లికిలించి, లేచి నిలబడి బద్ధకంగా ఒళ్లు విరుచుకున్నాడు. చెంబుతీసి పదిలంగా చంకలో పెట్టుకుని కాళ్లీడ్చుకుంటూ నడిచొచ్చి గుడి మండపంలోని స్తంభానికానుకుని మళ్లీ చతికిలబడ్డాడు.

"ఈ రేవు మొత్తం నారాయణ గుత్తకుచేసుకున్నాడు కదా, ఆయనుండగా మనకేం వస్తాయిలే గిరాకీలు!" బద్ధకంగా ఆవులిస్తూ నోటి ముందు నాలుగైదు చిటికెలేసుకున్నాడు.

"ఇందాకణ్నుంచి చూస్తున్నాన్నీవాలకం, ఏవిటొక్క లెక్కన ఆవులిస్తున్నావ్? రాత్రి సెకండ్ షో సినిమాగ్గాని వెళ్లావా?" అడిగేడు పూజారి కుర్రాడు, కుతూహలంగా జోగయ్య ముఖంలోకి చూస్తూ. ముందే చేత్తో పట్టుకున్న నాలుగరటి పళ్లూ జోగయ్య చేతిలో పెట్టేడు.

జోగయ్య అప్పటికప్పడే అరటిపండు ఒల్చుకుని తినడానికుద్యమిస్తూ "అవున్రా కుర్రాడా" అని ఊరుకున్నాడు.

"మరి చెప్పలేదేం, ఏం సినిమా అదీ, ఎలా వుందీ? మరేం లేదు, బావుంటే నేనూ వెళ్దామని. ఇంకెవరూ వచ్చేలా లేరు, గుడికి తాళం పెట్టేస్తాను. ఇప్పడప్పడే ఇంటికి పోయి ఏం చేస్తానూ? నూన్‌షో చూసుకుని పోతాను" కార్యకారణాల వివరణతో ప్రవాహంలా ముంచేసాడు కుర్రాడు జోగయ్యని.

ఆఖరి అరటిపండు గుటకేసే కార్యక్రమంలో చేతులు తిప్పతూ "ఎంత బావుందో చెప్పలేను. అదేవత్తీ ఆ పిల్లా... అదే హీరోయిను పిల్ల.. బలే రంజుగా వుందిలే" అన్నాడు జోగయ్య చూపుడు వేలూ బొటన వేలూ కలిపి ఆ రంజును అభినయించి,

"అవునట, అందరూ అంటున్నారు, కాని చిరంజీవిగాడుంటే ఇంకా గొప్పగా ఉణ్ణు" అన్నాడు కుర్రాడు "వాడేసే స్టెప్సే వేరులే"

"అహహ, అదేం లేదురోయ్, చిరంజీవి స్టెప్పుని మరిపించేసిందనుకో సగం సగం బట్టలేసుకున్న ఆ పిల్ల. అసలా పిల్ల తెరమీద కనపడ్డమే చాలు, యాక్షనెవడు చూస్తాడూ! పేరేంటోగానీ.. శ్రీదేవిని మించి పోయిందొరే, కొబ్బరి ముక్కలా వుంది పిల్ల. అవునూ, కొబ్బరి ముక్కంటే గుర్తొచ్చిందీ, రెండు కొబ్బరి చెక్కలివ్వరాదూ, మీ అత్తయ్య మామిడికాయేసి పచ్చడి చేస్తానందీ.." ఆ రుచిని తల్చుకుని నోట్లోకొచ్చిన నీళ్లని చప్పరించాడు జోగయ్య.

ఎక్కడన్నా బావకాని వంగతోటకాడ కాదన్నట్టు మొహం పెట్టి చటుక్కున లేచిపోయాడు పూజారి కుర్రాడు– "అది కుదర్దులే, మా నాన్న 'తిడతాడు" అన్నాడు.

మండపం మెట్లకి వెనకవైపు కూర్చున్న రాజేశ్వరమ్మకి వద్దనుకున్నా ఈ సంభాషణంతా చెవుల్లో దూరుతోంది. పిండప్రదానం చేయిస్తున్న నారాయణ పంతులు కోసం నిరీక్షిస్తోందావిడ.

"ఈ నారాయణ పంతులు ఓ పట్టాన చెప్పడు. వీలైనంత ఆలస్యం చేసి అవతలివాళ్ల దగ్గర డబ్బులు బాగానే గుంజుతాడు. సువాసినీ పూజ చేయించుకునే వాళ్లు ఒక్క క్షణం ఆలస్యంగా వచ్చేరు కానీ, లేకపోతే ముందీ కార్యక్రమం ముగియాల్సిందే! ఈసరికి తను లాంచీలో వుండాల్సిన మాట!"

బొబ్బర్లంక నించి అవసరమైన రోజు పొద్దున్నే లాంచీలో ఇవతలొడ్డుకి వచ్చి పదకొండూ ఆ ప్రాంతానికంతా తిరిగి లాంచీ ఎక్కుతుంది రాజేశ్వరి. ఎందుకో ఆ తతంగం అంతా ముగిసేవరకూ పచ్చి గంగ కూడా ముట్టబుద్ధి కాదామెకి. ఈ వేళ పొద్దున్న తను బయలుదేరే వేళకి పెద్ద పిల్లాడు తప్ప మిగిలిన వాళ్లంతా నిద్దట్లో వున్నారు. తొందరగా వచ్చేస్తానని చెప్పి వచ్చింది. రాత్రి బియ్యం లేక అన్నం వండలేదు, ఏ ఉప్మానో తాలింపు వేద్దామంటే కనీసం గుప్పెడు నూకలు కూడా లేకపోయాయి. ఇంత వయసొచ్చీ తనకే నీరసంతో శోషొచ్చినట్టుంది. ఇంక, నోరులేని కుర్ర వెధవలు ఎంతగా ఎదురుచూస్తున్నారో తన కోసం, తను పట్టుకెళ్లే బియ్యం కోసం.

ఈ రోజీ తంతంతా ముగిసి తను వెళ్లేసరికి ఎలా లేదన్నా ఒంటిగంటో, రెండో అయ్యేలా వుంది.

రాజేశ్వరి కళ్లల్లో మూడేళ్ల చంటాడు మెదిలాడు. పెద్ద పిల్లలకి అలవాటే, ఏ గోదావరి నీళ్లో కడుపులో నింపుకుని ముణగదీసుకు పడుకోవడం. చంటివెధవ చేసే ఆగం అంతా ఇంతా కాదు, పాపం! వాడు మాత్రం ఏం చేస్తాడు? ఆకలి వాణ్ణలా ఏడిపిస్తుంది.

అన్ని సదుపాయాలూ వున్న ఈ రోజుల్లో కూడా నలుగుర్ని కనడం ఎంత పొరపాటో అని రాజేశ్వరి అనుకోని రోజుండదు. పెద్దాడి తర్వాత ఇద్దరూ ఆడపిల్లలే పుట్టడంతో "ఇంకోసారి చూద్దాం, మగపిల్లాడు పుడతాడేమో" అన్నాడు భర్త జగన్నాథశాస్త్రి. "ఆడపిల్లే పుడితేనో" అన్న రాజేశ్వరితో "పుట్టనీ, చెట్టుకు కాయ బరువా!" అని కూడా అన్నాడు. అతను కోరుకున్న రెండో కొడుకు పుట్టేడు కానీ, ఆ కబురు వినకుండానే జగన్నాథం మాయమైపోయేడు.

అతనున్నన్నాళ్లూ రాజేశ్వరి ఇల్లు కదిలి ఎరగదు.

రోజూ లాంచీలో గోదావరి దాటి, ఈశ్వరాలయంలో అర్చనలూ-అభిషేకాలూ, రాజమండ్రిలో పౌరోహిత్యాలూ చేసి బాగానే సంపాదించేవాడు జగన్నాథం. తాంబూలం కూడా వేసుకునే అలవాటు లేని వాడవడం వల్ల సంపాదించిన డబ్బులు జాగ్రత్తగా భార్యకి తెచ్చి ఇచ్చేవాడు.

బొబ్బర్లంకలో గోదావరి ఒడ్డునే వాళ్లకున్నది పూరిపాకే అయినా, సాయంకాలాలు భర్తతో, పిల్లల్తో వాకిట్లో చాప పరుచుకుని కూర్చుంటే దేవలోకంలో సింహాసనం ఎక్కినంత గొప్ప అనుభూతి కలిగేది. ఇంటి చుట్టూ విరగకాసిన కూరగాయలూ, గుత్తులు గుత్తులుగా పూసిన పూలమొక్కలూ చూస్తూ తన జీవితానికింకేం అక్కరలేదు అనుకునేది రాజేశ్వరి. ఆ కాయలకీ, పూలకీ, తమకీ జీవశక్తి నిచ్చిన గోదావరి మాతని రోజూ బిందెతో నీళ్లకోసం వెళ్లినప్పుడు చారెడు పసుపూ, చిటికెడు కుంకుమతో పూజించి, ఆ పసుపు కాళ్లకీ, ఆ కుంకుమ నుదుటికీ పూసుకుని, బిందెతో నీళ్లు ముంచుకుని తిరిగొచ్చేది.

"బాగానే వున్నావు అమ్మవారిలా" అని నవ్వేవాడు జగన్నాథం.

నిజానికి అద్దంలో చూసుకోవాలంటే భయం రాజేశ్వరికి. తనెంత అందవికారంగా వుంటుందో తనకి తెలుసు. ముసలి తండ్రికి వండిపెట్టే యవ్వనపు రోజుల్లో నీళ్లకోసం వెళ్లినప్పుడు నిశ్చలంగా వున్న గోదావరి చెలమలో తన మొహాన్ని చూసుకుని కంటనీరు పెట్టుకునేది రాజేశ్వరి. పెద్ద పెద్ద బండ పెదవులూ, చట్టిముక్కూ, చీపి కళ్లూ, నల్ల జీడిగింజలాంటి శరీర ఛాయా, తన రూపం తనకే అసహ్యం కలిగించేది. కాని, వెనకా ముందూ ఎవరూ లేని జగన్నాథానికి తను నచ్చిందనీ, అతను తనని పెళ్లి చేసుకుంటాడనీ తెలిసినప్పుడు రాజేశ్వరిలో ఏ భావాలూ ఉరకలేసాయో చెప్పడం కష్టం. తన తండ్రి రాసిచ్చిన ఆ పూరి గుడిసె కోసమూ, చారెడు మడిచెక్క కోసమూ అతను తనని పెళ్లాడేడని అనుకోవడం ఆమెకే మాత్రం నచ్చని విషయం. పచ్చని దబ్బపండు ఛాయలో, కోటేరేసిన ముక్కుతో జగన్నాథం నవమన్మథుడల్లే కన్పించేవాడామెకి. పెద్దాడిదంతా తండ్రి పోలిక, మూడోపిల్ల పోలిక తండ్రిదైనా రంగు తనది. ఇక పెద్ద పిల్లా, చిన్నాడూ అచ్చు గుద్దినట్టు తన పోలికే.

"రాజేశ్వరమ్మగారూ! పంతులుగారు పిలుస్తున్నారు" భుజం పట్టుకుని కుదుపుతోందొకావిడ. ఎప్పుడు మాగన్నుగా నిద్ర పట్టిందో తెలీనే లేదు రాజేశ్వరికి. చెట్టుకిందున్న చేటలూ వగైరా సరంజామానంతా ఎప్పుడు గోదావరి ఒడ్డుకి చేరవేసారో గమనించనే లేదు.

"రాజేశ్వరీ! చప్పున గోదాట్లో ఓ మునుగు మునిగి రా, చాలా ఆలస్యం అయిపోయిందిప్పటికే" అంటున్నాడు నారాయణగారు హడావుడి పడుతూ. రాజేశ్వరి తత్తరపడుతూ లేచి వెళ్లి గోదాట్లో మునిగి తడిబట్టతో వచ్చి అప్పటికే అక్కడ వేసి వున్న కొత్త పీటమీద కూర్చుంది.

పదకొండు రోజుల క్రితం ఈ లోకం విడిచి వెళ్లిపోయిన ఓ పెద్దింటి ముత్తైదువ పేరుతో సువాసినీ కార్యం జరుగుతోందక్కడ.

ఒక పెద్దామె ముందుకొచ్చి పళ్లెంలో కలిపి పెట్టిన పసుపును రాజేశ్వరి ఒంటికంతా పూసింది. మొహానికీ, కాళ్లకీ మరింత దట్టంగా పట్టించింది. నాలుగు వేళ్లతో చారెడు కుంకుమ తీసి నుదుటిమీద మెత్తింది. రెండు చేతులకీ నిండుగా రంగు రంగుల గాజులు తొడిగింది. ఒళ్లో ఓ కొత్త చేట నుంచి దాన్లో బియ్యం పోసి, ఆపైన కొత్త చీర, రవిక, కొబ్బరిబొండాం, అరటిపళ్లూ, చిన్న అద్దం వగైరాలు పెట్టింది. రెండు తమలపాకులు ఓ పక్కన పెట్టి, పసుపుతో గౌరమ్మను ప్రతిష్ఠించి, ఆ ఆకుల్లో బంగారు మంగళసూత్రం, నల్లపూసలూ, వెండి మట్టెలూ, నూటపదహారు రూపాయలూ పెట్టించాడు నారాయణగారు. చచ్చిపోయిన పునిస్త్రీ స్థానంలో రాజేశ్వరిని పేరంటాలుగా కూర్చోబెట్టి సువాసినీ పూజ జరిపిస్తున్నాడాయన.

దూరంగా గోదావరిమీద పాపికొండలవైపు తరలిపోతున్న పడవని నిర్లిప్తంగా చూస్తూ కూర్చుంది రాజేశ్వరి. అనుకోకుండా తలదించి చేటలోకి చూడబోయిన ఆమెకి ఆ చౌకబారు అద్దంలో తనవి రెండు ముఖాలు కన్పించి కొద్దిగా ఒళ్లు జలదరించింది. ఆ పసుపు కుంకాల పూతలో తను నిజంగానే అమ్మవారల్లే వున్నట్టుంది.

ఆమె చూపులు అన్నిట్నీ చీల్చుకుని చేటలో అడుగునున్న బియ్యం మీదికి పోయాయి. రెండు శేర్లుండవచ్చు. రెండ్రోజులు తిండికోసం వెతుక్కోనక్కర్లేదు. తాంబూలంలోవేవీ తనకియ్యడు నారాయణగారు. అంతా ముగిసేక వెళ్లేముందు అక్కడికి వచ్చిన ఆడాళ్లంతా తన కాళ్లకి నమస్కరించి తృణమో పణమో చేతిలో పెడతారు. అదృష్టం బావుంటే ఒకోసారి పదో పాతికో ముట్టిన రోజులున్నాయి. అవతలివాళ్లు అంతగా లేనివాళ్లైతే తనకి అన్నీ గీసిగీసి ఇస్తారు. నారాయణగారి తాంబూలంలో కూడా అయిదో పదో పెడతారు. చీరబదులు రవిక గుడ్డతోనే సరిపెట్టుకోవాలి.

ఇంకా నయం! ఈ మాత్రానికైనా తను నోచుకుంది.

భర్త కన్పించకుండా పోయిన కొత్తల్లో తనూ పిల్లలూ గోదాట్లో దిగడం తప్ప మరో మార్గం లేదనుకుంది.

గోదావరికి వరదొచ్చి లాంచీలు నడవక తనూ పిల్లలూ పస్తులుండాల్సొచ్చినప్పుడల్లా కోపంతో గోదావరిని తిట్టిపోస్తుంది రాజేశ్వరి. తమ జీవితాన్నిలా భ్రష్టు పట్టించింది ఈ ముదనష్టపు గోదారే అనుకుంటుంది. వరద తగ్గి ఎప్పట్లా అయ్యాక చెంపలు వేసుకుని తనని తనే తిట్టుకుంటుంది. ఈ గోదావరి తల్లే లేకపోయుంటే తనగతీ, పిల్లల గతీ ఏమైవుండేది?

గోదావరికి వరదొచ్చిన రోజే జగన్నాథం మాయమైపోయాడు. వరద తగ్గేక వస్తాడు లెమ్మనుకుని ఎప్పట్లాగే నిశ్చింతగానే వుంది తను. వరద తగ్గి రెండు రోజులైంది, మూడు రోజులైంది.
జాడే లేదు. అతన్ని వెతుక్కుంటూ పిల్లల్ని [illegible]సుకుని గోదావరి ఇవతలికి వచ్చింది తను. అన్ని రేవుల్లోనూ, అన్ని ఆలయాల్లోనూ వెతికింది. పురోహితులందర్నీ తన భర్త గురించి వాకబు చేసింది, లాభం లేకపోయింది. ఎవరూ ఏ మాత్రం ఆచూకీ చెప్పలేకపోయారు.

కాళ్లరిగేలా తిరిగి తిరిగి ఇంటికి చేరుకుని వాళ్లకింత అన్నం వార్చిపెట్టి, పిల్లల్ని రెక్కలకింద దాచుకున్న పక్షిలా పొదువుకుని పడుకుంది. ఆ రాత్రి కంటిమీదికి కునుకే రాలేదు. ఒకవేళ... జగన్నాథం.... నిండుగోదాట్లో ... భయంతో వణికిపోయింది. ఆ మాటను అనుకోవడానికే భయపడుతుంది తను. ఈ పసుపూ కుంకుమల్లేకపోతే ఈ మాత్రపు జీవనాధారం కూడా దొరికి వుండేది కాదు.

భర్తపోయినవాళ్లు సువాసినీ పూజకి అర్హులు కారు. తనవీ, పిల్లల్నీ చూసి పెద్దాయన నారాయణశాస్త్రి జాలిపడి ఈ మాత్రమైనా ఆధారాన్ని చూపించబట్టి కాని.... లేకపోతే తనూ పిల్లలూ ఎప్పుడో గోదాట్లో....

మతాల గురించీ, వాటి నియమాల గురించీ, ఇప్పుడిప్పుడొస్తున్న స్త్రీ ఉద్యమాల గురించీ రాజేశ్వరికేం తెలీదు. దేశంలో ఎక్కడేం జరుగుతోందో ఆమెకక్కర్లేదు. గోదావరికటు బొబ్బర్లంకా, ఇటు రాజమండ్రీ తప్ప మరో ప్రపంచం తెలీదు. నిరంతరం ఆమె మెదణ్ణి తొలిచేసే సమస్య ఒక్కటే- రేపు పునిస్త్రీ లెవరైనా చచ్చిపోతారా? తనకి పిలుపొస్తుందా? వాళ్ళు వాళ్ళు గోదావరి ఒడ్డునే సువా

సినీ పూజ చెయిస్తారా? తనకి పిలుపొస్తుందా? పిలిచినా తనకీ పిల్లలకీ నాలుగురోజుల వరకైనా సరిపడా బియ్యం పోస్తారా వాయనంలో– కొత్తల్లో "అయ్యో నేనేమిటీ ఇంత ఘోరంగా ఆలోచిస్తున్నాను" అని చెంపలేసుకునేది. క్రమంగా అలవాటైపోయి "తప్పేముందిలే, ఎవరు మాత్రం శాశ్వతంగా ఉట్టి కట్టుకుని ఊరేగుతారు?" అనుకుంటుంది.

పుణ్యాహవచనం ముగిసింది. ఓసారి గోదార్లో మునిగి ఒంటికంటిన పసుపూ కుంకుమా శుభ్రంగా కడుక్కుంది. వాయనంలోని సామగ్రినంతా జాగ్రత్తగా సంచిలోకి వంపుకుంది రాజేశ్వరి. చిలకాకుపచ్చ రంగు కొత్త ముతక నేత చీరని చేతిలోకి తీసుకోగానే ఆమె ఆడ మనసు అల్లరిచేసింది. ఆ చీరనలాగే గుండెలకి హత్తుకుని సంచిని గోదారి మాత విగ్రహం పాదాల దగ్గర పెట్టి, మరుగు ప్రదేశంకేసి నడిచింది. చిరుగులుపడి వెలిసిపోయి బూడిద రంగులో వున్న ఒంటిమీది పాత చీరని విప్పేసి ఆదరాబాదరాగా కొత్త చీరని చుట్టబెట్టుకుంది.

కొత్త చీర కట్టుకుని ఎన్నాళ్లైందో!

ఎవరో బాగా వున్నవాళ్లు తప్ప ఇలా చీరలివ్వరు. ఇదివరకు రెండుసార్లు ఎవరో ఇచ్చిన చీరల్ని పెద్దాడికి జ్వరం వచ్చినప్పుడోసారి, చంటాడికి వాతగుణం కప్పించినప్పుడోసారి బొబ్బర్లంక పేరమ్మకి అమ్మేసింది.

తడి చీరని విప్పెయ్యగానే కొండంత బరువు దింపుకున్నట్టయింది. రాజేశ్వరి బయలుదేరేసరికి రేవంతా నిర్మానుష్యంగా వుంది. కాషాయ బట్టలు కట్టుకున్న ఓ సాధువెవరో ఎక్కడో యాచించి తెచ్చుకున్న అన్నాన్ని కాబోలు ఆవురావురుమని తింటున్నాడు మండపం మెట్ల మీద. బ్రిడ్జి అవతల రేవులోంచి బట్టలుతికే చప్పుడు లయబద్ధంగా వినిపిస్తోంది. చెట్టు కొమ్మల్లో చేరిపోయిన కాకులు నిద్రలో జోగుతూ, మెలుకువొచ్చినప్పుడల్లా 'కావు' మంటున్నాయి. సూర్యుడు నడినెత్తిన నిలబడి నిప్పులు చెరుగుతున్నాడు.

మెట్లెక్కి గట్టు మీదికి వచ్చేసరికి ఒళ్ళు తూలినట్టయింది. పొద్దుట్నుంచీ పచ్చి మంచినీళ్లయినా తాగలేదని గుర్తొచ్చింది.

ఇంచుమించు యాచన లాంటి నీచస్థితికి ఆర్థికంగా దిగజారిపోయినా, ఎక్కడా తిండికి కక్కుర్తి పడే అలవాటు మాత్రం కానందుకు సంతోషిస్తుంది రాజేశ్వరి. ఈ క్షణంలో మాత్రం అలాంటి సంతోషం లాంటిదేం కలగలేదు.

గోదావరొడ్డునే లాంచీల రేవూ వరకూ ఎంత దూరం నడవాలో తల్చుకుంటే గుండె గుభేలుమంది. వెనక్కెళ్ళి గోదారి నీళ్ళు నాలుగు దోసిళ్ళు దాగుదామా అంటే తిరిగి మెట్లన్నీ దిగే ఓపిక లేదు.

పైట చెంగు భుజాల మీది నుంచి నిండుగా కప్పుకుని నడక మొదలుపెట్టింది రాజేశ్వరి. మార్కండేశ్వరాలయం దగ్గరకొచ్చేసరికి గొంతెండిపోతున్నట్టు తోచింది. ఆలయం లోపలికి నడిచి ట్యాప్ విప్పి కడుపు నిండా నీళ్లు తాగింది. ఎవరూ వచ్చే వేళ కాక గుడి కూడా నిశ్శబ్దంగా వుంది. చౌకీదారు కాబోలు గోపురం నీడలో బల్లమీద పడి నిద్రపోతూ గురక పెడుతున్నాడు.

లాంచీ అందుతుందో లేదోనని ఆత్రుత ఓ పక్క, పిల్లలు ఆకల్తో అలమటిస్తుంటారనే తొందరో పక్కా రాజేశ్వరిని తరుముతున్నాయి.

ఇంకా నయం– లాంచీల వాళ్లెవరూ తన దగ్గర డబ్బులు తీసుకోరు.

లాంచీలో ఓ మూలగా ఒదిగికూర్చున్న రాజేశ్వరిని బొబ్బర్లంక చౌదరిగారు పలకరించాడు– "రాజేశ్వరమ్మా! పిల్లలు కులాసాగా వున్నారా" అంటూ.

ఎప్పుడూ మాట్లాడి ఎరగని చౌదరి అలా పలకరించేసరికి రాజేశ్వరి తబ్బిబ్బు పడింది. ఆమె సమాధానం చెప్పే లోపలే చౌదరి అందుకున్నాడు–"మా పెద్దోణ్ణి ఏరే పెట్టేస్తున్నాం. కొంప ఖాళీ చేస్తే అక్కడ మంచి బిల్డింగు కట్టుకుంటాడంట ఆత్తోరిచ్చిన కట్నంతో. ఆళ్ల డబ్బూ, ఆళ్లిష్టం. వద్దంటానికి మనవెవరం చెప్పు" అంటున్నాడు.

రాజేశ్వరి వెలవెలాపోయింది. "ఏ కొంప మాట నాయ్యగారూ మీరంటోంది ?" అంది భయపడుతూ, మనసులో ఏదో కీడును శంకిస్తూ.

"ఇంకే కొంప మాటో అయితే నీకెందుకు చెప్తానమ్మా, మీ కొంప మాటే. నీకు తెలీదా ఏంటి అప్పుడే మూడేళ్ళు దాటిపోడంలే జగన్నాథం అమ్మేసి? మూడేళ్ల క్రితం వచ్చిన వరదల ముందు చాలా అవసరంగా డబ్బు కావాల్సొచ్చిందని తొందరపెట్టి, అప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ కూడా జరిపించేశాడు. ఆ డబ్బుచ్చుకునే కదా అతను దేశాలట్టుకుపోయింది" అంటున్నాడు చౌదరి. ఆ తర్వాత ఆయనేం మాట్లాడేదో రాజేశ్వరి చెవుల కెక్కలేదు.

లాంచీలో వుండగానే జ్వరం పొంగుకుంటూ వచ్చింది. ఇంటికెలా వచ్చిపడిందో, పొయ్యంటించి కాసిని బియ్యం ఎలా పడేసిందో ఆమెకే తెలీదు. చాప మీద పడి నిద్రపోయింది. మధ్యలో ఎప్పుడో "అమ్మా, అన్నం వార్చేస్తానే, చింతపండు పచ్చడి కలుపుకుని మేం తింటున్నాం, నువ్వూ రెండు ముద్దలు తినవే" అని పెద్దాడు అనడం మాత్రం గుర్తుంది.

మర్నాటికల్లా ఒంటిమీద కుండల్లా పోసి పొంగులోకి దించింది రాజేశ్వరికి. ఆ జ్వరం జ్వరం పది రోజులు కన్ను తెరవకుండా పడి వుంది.

జ్వరం తగ్గుముఖం పట్టి తెలివొచ్చాక– ఇంటి చాకిరీ అంతా చేస్తూ చెల్లెళ్ళనీ, తమ్ముణ్ణీ సందరిస్తోన్న పెద్ద కొడుకుని చూసి కళ్ళలో నీళ్ళొచ్చాయి రాజేశ్వరికి.

రాజేశ్వరి పూర్తిగా కోలుకునేసరికి మరో పది రోజులు పట్టింది. ఇంట్లో అన్నీ ఎప్పుడో నిండుకున్నాయి. ఆ రోజు అనాలోచితంగా చిలకాకుపచ్చ చీర కట్టేసుకున్నందుకు తనని తనే తిట్టుకుంది రాజేశ్వరి. వారం క్రితం ఒకసారి ఆమె నోటి చివరి కొచ్చింది పెద్దాడిని నారాయణ గారింటికి వెళ్ళి కాసిని బియ్యం, పది రూపాయిలూ అప్పుగా అడిగి తెమ్మనాలని. మళ్ళీ వెంటనే అలా అడగడం నీచంగా వుంటుందనీ, ఆయన కోపం వస్తే ఆ మాత్రం బతుకుతెరువుకి కూడా నీళ్ళొదులుకోవాలనీ ఆ ప్రయత్నం మానుకుంది.

చీకటితోనే కాస్త నున్నపిండి నల్చుకుని తల మీంచి స్నానం చేసింది రాజేశ్వరి. చిలకపచ్చ చీరని ఉతికి ఆరబెట్టి ఎప్పటి చిరుగుల బూడిద రంగు చీరని కట్టుకుని పిల్లల్ని జాగ్రత్తని చెప్పి లాంచీ ఎక్కింది.

లాంచీ దిగి పుష్కరాల రేవు చేరుకునే సరికి ఎనిమిది గంటలు కావస్తోంది. ఆ రోజు శనివారం కావడం వల్లనే అక్కడంతా రద్దీగా వుంది. గుళ్లో గంటలు గణగణా మోగుతున్నాయి. స్నానాలు చేసి పైకి వస్తున్నవాళ్ళు వస్తుండగా, దిగేవాళ్ళు దిగుతున్నారు. ఆడవాళ్ళు కొందరు మెట్ల మీది గదుల్లోకి వెళ్లి పొడి చీరలు కట్టుకుంటున్నారు.

కొందరు మాత్రం ఒంటి కంటుకుపోయిన తడిచీరల్తోనే నీళ్లోసుకుంటూ తపతపా గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. అంత రద్దీలోనూ పూజారి కుర్రాడు ఆ దృశ్యాల్ని దొంగ చూపులు చూస్తున్నాడు.

రాజేశ్వరి కళ్లు నారాయణ పంతులు కోసం వెతుకుతున్నాయి. వెతికి వెతికి ఆమె చూపులొకచోట టక్కున ఆగిపోయాయి. అప్పుడే మెట్లకా చివర గోదారొడ్డున సువాసినీ పూజ జరిగిపోతోంది. కళ్ళు చికిలించి నిశితంగా పరిశీలించి చూసింది. తను కూర్చోవాల్సిన స్థానంలో ఎవరో కొత్తావిడ కూర్చుని పూజ జరిపించుకుంటోంది.

"అయ్యో.... అయ్యో..." అని గోల పెట్టింది రాజేశ్వరి అంతరాత్మ. తనింక రాదనుకుని ఇంత పని చేసుంటాడు ఆ పంతులు. ఎంత పని జరిగిపోయిందీ గుండెల్లో రాయిపడినట్టయింది. ఉక్రోషం ముంచుకొచ్చి ముక్కుపుటాలదిరేయి. కళ్ళల్లో నీళ్లు నిండుకొచ్చాయి. అడుగు తీసి అడుగెయ్యలేనంత భారంగా అనిపించింది శరీరం ఎలాగో తడబడుతూ అక్కడి వరకూ నడిచింది.

అక్కడ పూజ చేయిస్తున్నవాడు నారాయణ పంతులు కాదు, జోగయ్య పంతులు. పీట మీద కూర్చున్నది ముత్తయిదువ కాదు, మంచి పొంకంలో వున్న ఇరవై ఏళ్ళ లోపు పిల్ల. దానికి పెళ్లయిందో లేదో కాని, రుజువు కోసం అన్నట్టు ఇంత లావు పసుపుతాడు మెళ్లో వేసేసుకుంది. ఏ దిక్కులేని తనకి తప్పక ఈ అశుభ కార్యానికొడబడి ప్రేతాత్మ స్థానంలో కూర్చుంటోంది, చూపులకి చక్కని చుక్కల్లే వుంది. దీనికేం పొయ్యేకాలం? తను లేకపోవడం చూసి ఈ జోగయ్య గాడిదంతా చేసుంటాడు. ఎర్రగా బుర్రగా వున్న ఆడదాన్ని చూస్తే చాలు ఈ ధవకి మతి పోతుంది. ఇదెవత్తో సమయం చూసి వీణ్ని బాగానే బుట్టలో వేసుకుంది. ఆ నారాయణ పంతులే వూరో వెళ్తూ ఈ రేవులో పూజలన్నీ ఈ త్రాష్టుడికి అప్పగించినట్టున్నాడు అనుకుంది.

అక్కడికి కొంత దూరంలో చెట్టు కింద సరంజామా అంతా సిద్ధంగా పెట్టుకుని మరో గుంపు కూర్చుని వున్నారు. వాళ్లని చూస్తూనే 'హమ్మయ్య' అని నిట్టూర్చింది రాజేశ్వరి.

"ఫర్వాలేదు, లేచిన వేళ మంచిదే, ఇప్పటికీ ఏం మించిపోలేదు. పోనీలే వాళ్లిచ్చే వాయనం ఆ పిల్లని తీసుకొచ్చి వీళ్లిచ్చేది నేను తీసుకుంటాను" అనుకుంది. అటు నడిచి వాళ్లంతా కూర్చున్న చెట్టు క్రింద మరో పక్కగా కూర్చుంది.

"పాపం, నారాయణ పంతులు పోయాట్టుగా ఈమధ్య" అంటోందో పెద్దావిడ ఇంకెవరితోనో. తుళ్లి పడింది రాజేశ్వరి. "హరి భగవంతుడా ఎంత పని చేశావు" అనుకుంటుంటే దుఃఖం పొంగివచ్చింది. పైట చెంగుతో కళ్లొత్తుకుంటూ అలా ఎంతసేపు కూర్చున్నా అవతల జోగయ్య నడిపిస్తున్న సువాసినీ పూజ ముగిసే విధం కనిపించడం లేదు.

(17వ పేజీ చూడండి)

# మ—న—సా... తృప్తిపడకే!

దాక్షాయణి పురిణి



లైబ్రరీ నుంచి బయట పడ్డ నేను, మబ్బులు కమ్ముకోవడం చూచి, చాలాహాపీగా ఫీలయ్యాను. ఎందుకంటే వర్షం వచ్చేముందు ఎట్మాస్ఫియర్ నాకెంతో ఇష్టం!

మా మెడికల్ కాలేజి నుంచి మా ఇల్లు దగ్గరే కావడంతో నడుస్తూ, వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తూ వెడుతున్నాను. అంతలో భుజం మీద చెయ్యి పడడంతో ఉలిక్కిపడి పక్కకి చూశాను. వాణి, నాతో పాటు మెడికో. "హాయ్" అంటూ పలకరించాను.

"ఏమిటీ కాలేజి వదిలి చాలా సేపయిందిగా" అంది, నా చేతిలో బుక్స్ వంక చూస్తూ. నేను చిన్నగా నవ్వేసి, "లైబ్రరీలో వుండిపోయి టైమ్ చూస్కోలేదు." అని బదులిచ్చాను.

"అవునూ, ఏమిటి నీకింత పరధ్యానం? నేను నిన్ను రెండుసార్లు పిలిచాను తెల్సా?" అంది.

"వర్షం వచ్చేలా వుంది కదూ ఈ వాతావరణం అంటే నాకు చాలా ఇష్టం వాణీ, ఎంజాయ్ చేస్తూ వినిపించుకోలేదు. సారీ" అన్నాను.

ఆమె నావైపు ఆశ్చర్యంగా చూస్తూ, "నువ్వు చెప్పేది నిజమేనా?" అంది. నేను దాని మాటలకి దానివైపు చూస్తూ, "యస్. నాకీ వాతావరణం అంటే చాలా చాలా ఇష్టం. నాకు రూపాలు మార్చే శక్తే వుండుంటే, హఠాత్తుగా ఏ నెమలినో అయిపోయి నర్తించాలనీ, రెక్కలొస్తే హాయిగా ఎగురుకుంటూ, ఆ నల్లటి మబ్బుల్తోటి ఆడుకోవాలని వుంటుంది." అంటున్న నా వైపు విప్పారిన కళ్ళతో చూస్తూ, "నువ్వు కవితలు కూడా రాస్తావా?" అని అడిగింది. నవ్వేసి, "ఈ వేళప్పుడు నువ్వెక్కడికి బయల్దేరావ్?" అంటూ ప్రశ్నార్థకంగా చూశాను. "సరితా వాళ్ళింటికి" అని తను సైకిలెక్కి "బై" చెప్పి వెళ్ళిపోయింది.

నేను ఇంటికెళ్ళేసరికి, టపటపామంటూ పుడమి వధువు ఆకాశం వరుని చేత ముత్యాలు తలంబ్రాలుగా పోయించుకుంటున్నట్టు వర్షం...

హాల్లోనే మమ్మీ, మా తమ్ముడు సంజయ్, చెల్లెలు శృతి నా కోసమే అన్నట్టు సోఫాలో కూర్చుని ఎదురుచూస్తున్నారు. "ఏమిటీ సభ్యులంతా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు; ఏమిటీ విషయం" అంటూ నవ్వుతూ అడిగాను.

మా శృతి "అక్కా, మరేమో" అంది. సంజయ్ "హుష్, నువ్వూరుకో! మమ్మీ కోప్పడుతుంది." అంటూ దాన్ని ఉరిమాడు. అంతే, ఇక ఇద్దరూ మమ్మీవైపు, నావైపు మార్చి, మార్చి చూస్తున్నారు.

తదేకంగా, నావైపే చూస్తున్న మమ్మీతో, "మమ్మీ ఏమిటలా వుండిపోయావ్? కొంపదీసి, నన్ను మర్చిపోయావా? ఏమిటీ? నేను స్పందన అనే అమ్మాయిని.

ప్రస్తుతం మెడిసిన్ ఫస్టియర్ జాయినయ్యాను. వసుంధరా దేవిగారి మొదటి అమ్మాయిని, అల్లరి పిల్లని..." అంటున్న నా దగ్గరకొచ్చి, తన రెండు చేతుల్తోటీ నా ముఖం పైకెత్తి, నా నుదుటిని ముద్దెట్టుకుని, నా భుజాలపై చేతులు వేసి, తీసుకెళ్ళి సోఫాలో తన పక్కనే కూర్చుండబెట్టుకుని, ఫ్లాస్క్‌లోని కాఫీ కప్పులో పోసి నాకిస్తూ "రియల్లీ అయామ్ ప్రౌడాఫ్‌యూ... స్పందనా!" అంది.

నేనాశ్చర్యంగా, "ఏమిటి మమ్మీ, ఏమైంది?" అంటూ అడిగాను. "...!"ఆంధ్రజ్యోతి"లో నీ మొదటి కథ "మరిచిపోకు నేస్తం" అచ్చయ్యింది. ఇదిగో కాంప్లిమెంటరీ కాపీ, నేను చదివాను. నిజంగా చాలా బాగా రాసావ్ తెలుసా? నీ కథ నన్ను నా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లోకి తీసుకెళ్ళింది" అంటున్న మమ్మీ వైపు పిచ్చిగా చూస్తూ, ఆంధ్రజ్యోతి తీసుకొని మేడ మీది నా గదిలోకి పరుగెత్తాను...

నా రూమ్‌లోకి వచ్చి, తలుపులు దగ్గరగా వేసి బెడ్ మీద పడుకుని పుస్తకాన్ని గట్టిగా హత్తుకున్నాను. నమ్మలేక పోతున్నా; నిజంగా నా కథ అచ్చయిందా, ఎప్పుడో హాలిడేస్‌లో రాసి పంపిన నా కథ నిజంగా అచ్చయిందా, నా చిన్ని గుండె ఈ ఆనందాన్ని తట్టుకోలేక కాబోలు వేగంగా కొట్టుకొంటూంది!

బుగ్గల మీద జారుతున్న కన్నీటిని తుడుచుకుంటూ, పేజీలు నెమ్మదిగా తిరగవేసి, నా కథ దగ్గర ఆగిపోయాను. "మరచిపోకు నేస్తం" అన్న

## ఒకే ఒక్కటి!

ఒక్క జ్యోతి చాలు
వేల దివ్వెల ఎదలో ప్రాణం పోసేందుకు!
ఒక్క నవ్వు చాలు
యుగాల జ్ఞాపకాలకు పునాది వేసేందుకు!
నేస్తం...
ఏ ఒక్క తోడు చాలు
బతుకు అంచులవరకూ పయనించేందుకు!!

— "కిరణ్‌ప్రభ"

టైటిల్ కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. నా కళ్ళు అక్షరాల వెంట తిరగసాగాయి.

గత మూడు సంవత్సరాలుగా, నా మదిలో ఓ చిరు కదలికగా వుంటూ, నన్ను స్పందింప చేస్తూన్న ఓ నేస్తం....

నా మదిలోని భావమాలలు ఎలా నీకివ్వాలో తోచడం లేదు. కుసుమాలన్నీ నేనంటే నేనని పోటీ పడుతుంటే, మొత్తం నీకర్పిస్తున్నా.... వాటిని నీ హృదయంలోనే దాచుకుంటావో...... ఓసారి నా భావకుసుమాల సుమధుర ఘోషన్ని చూసి, వాటి సుగంధాన్ని ఆఘ్రాణించి బయట విసిరివేస్తావో..... నీ ఇష్టం!

అసలు స్నేహం అంటేనే విలువ లేదు అనుకునే నీకు, స్నేహం గురించి చెప్పడం పెద్ద సాహసమే అవుతుంది.... అయినా నెమదీయన మకో! అంటూ మొదలెట్టి, చివరిగా "మరిచిపోకు నేస్తం, హృదయమంటే సాధ్యమా"? అంటూ ముగించాను.

అంకితం: నాలో రాయగలనన్న స్ఫూర్తిని కలిగించి, నాకు స్నేహాన్ని పంచినట్టే పంచి, దూరమైపోయిన ఓ అపురూప వ్యక్తి
బెస్ట్ ఫ్రెండ్ శ్రీనివాస్

అంటూ, అంకితమిచ్చిన నా కథని చదవడం అయిపోయాక కూడా అలాగే చూస్తుండిపోయాను.

నాలో జ్ఞాపకాల తరంగాలు అలల్లా లేచాయి. కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయ్...

ఎందుకు శ్రీ... ఎందుకు నాకు దూరమైపోయావ్? ఏం చేశానని? అసలెందుకు నువ్వు నాతో బెస్ట్ ఫ్రెండ్‌షిప్ చేయడం? చేసినట్టే చేసి ఎందుకు మధ్యలో మన అపురూప స్నేహాన్ని తుంచేశావ్?

ఈ రాత్రివేళ, అదేనోయ్, నువ్వు గుర్తొచ్చిన వేళ, ఎందుకో నా కళ్ళల్లో ఈ కన్నీళ్ళు! ఆ కన్నీళ్ళల్లో నీ రూపం కరిగిపోతోంది. కరిగి తిరిగి నా చెక్కిలిని స్పృశిస్తోంది.

భౌతికంగా నాకందరూ వున్నా, మానసికంగా నేను ఒంటరిదాన్ని శ్రీనూ, నేనీ ఒంటరి తనాన్ని భరించలేను నాకు నీ అభిమానం కావాలి, నీ సాన్నిహిత్యం కావాలి, నీ స్నేహం కావాలి ప్లీజ్... ఎక్కడున్నావ్? నన్నర్థం చేసుకో నేస్తం...

ఎక్కడో ఎవరో రాసిన వాక్యాలు, "నా తీయటి కోరిక నువ్వు. నేను పారేసుకున్న జ్ఞాపకానివి నువ్వు. నా మ—న—సు అనే సామ్రాజ్యానికి అధిపతివి నువ్వే. ఆ మూగ బాధ నీకు వినిపించడం లేదా ?"

నాకు మాత్రమే పరిమితమయ్యే వ్యక్తి నాక్కావాలి. నా ఆలోచనలు, నా బాధలు, నా చిన్ని చిన్ని ఆనందాలు, పంచుకునే నేస్తం నాక్కావాలి. ప్రపంచమంతా నన్ను వెలివేసినట్లు చూసిన క్షణంలో నేను దిక్కుతోచక ఉక్కిరిబిక్కిరయ్యే క్షణంలో, 'నీకు నేనున్నాను నేస్తం, నీ సమస్యలు నావి కావా?' అనే వ్యక్తి నాక్కావాలి శ్రీనూ, అది నువ్వే ఎందుక్కాకూడదు? అయ్యే క్షణంలో ఎందుకు దూరమయ్యావ్? అది నువ్వే అని నీకూ తెలుసు కదూ!

ఇక్కడేమో నేను, నువ్వు గుర్తొచ్చిన ప్రతి క్షణం నరకం అనుభవిస్తూ, నీ జ్ఞాపకాలతో, నీ ఆలోచనలతో ఏదో రాజ్యం కోల్పోయిన రాణిలా బాధపడుతుంటాను. నువ్వేమో అక్కడ నా బాధేదీ నీది కాదన్నట్టు, నీ ఫ్రెండ్స్‌తో హాయిగా కబుర్లాడేస్తూ వుంటావ్ అనే ఊహ నన్ను కోసేస్తోంది శ్రీను...

నువ్వు యండమూరి 'ఆనందో బ్రహ్మ' చదువు అన్నప్పుడు, అందులో ఏముంది? అనుకుంటూ, చదివిన నేను ఆ అనిర్వచనీయమైన అనుభూతి నుంచి తేరుకోకముందే ఎలా వుంది సందూ? "ఓ అద్భుత కావ్యంలా లేదూ, నాకది చదవగానే ఏం అనిపించిందో తెలుసా? ఓ పౌర్ణమి నాటి వెన్నెలలో తాజమహల్‌ని చూస్తుంటే నువ్వు నా ప్రక్కనే చేరి, నాతో కబుర్లు చెబుతున్న అనుభూతి! " అంటూ రాసిన నువ్వు ఎలా నాకు దూరమైపోయావ్ నేస్తం....

తన జ్ఞాపకాల నుంచి బయటపడాలనే ప్రయత్నంలో నాకిష్టమైన పాటలు రికార్డ్ చేసిన క్యాసెట్ తీసి టేప్ ఆన్ చేశాను. అందులో నుంచి సన్నగా, తీయగా, "మ—న—సా... తుళ్ళిపడకే, కసిగా ఆశపడకే, అతనికి నీవు నచ్చేవో లేదో, ఆ శుభ గడియ వచ్చేనో రాదో, తొందరపడకే....

★

## భావ వీచిక—2

### ప్రసవ వేదన

చేతులు చేరువలోనే మాటలు
కోటలు దాటుతాయట
ఓ బీజం మొలకెత్తేందుకు, ఓ మొలక
తల ఎత్తేందుకు
ఓ గ్రుడ్డు పిల్లగా మారేందుకు, ఓ కసికందు
కళ్ళు తెరచేందుకు
క్షణం ఒక నరకమై మృత్యువు నెదిరించి
సృష్టికి ప్రతిసృష్టి చేసే ఓ అద్భుత క్షణం
అక్షరలక్షల మాటున పుట్టే ఆ అక్షరం
కవిగుండె ప్రసవపు తొలిచూలు కవిత
ఈ భావగీతిక———

—ధనికొండ వెంకటేశ్వరి

Hyderabad, India

నిస్సత్తువతో నడుం పీక్కుపోతోంది. తల కింద చెయ్యి పెట్టుకుని అక్కడే అలా నడుం వాల్చింది రాజేశ్వరి. అంత సందట్లోనూ కలతనిద్ర పట్టేసింది ఆమెకి.

ఎవరో తట్టి లేపినట్టుగా చటుక్కున మెలుకువ వచ్చి తుళ్లిపడి లేచికూర్చుంది.

జోగయ్య పంతులు ధ్వజస్తంభం వెనుక నిలబడి గబగబా బీడీ దమ్ము లాగుతున్నాడు.

రెండవసారి సువాసినీ పూజకి అన్నీ సర్ది వున్నాయి. ఆ పిల్ల మళ్లీ గోదాట్లో మునిగొచ్చి పీట మీద కూర్చోడానికి సిద్ధపడుతోంది.

ధ్వజస్తంభానికి ఇవతలివైపు నిలబడింది రాజేశ్వరి. "అన్నగారూ" అందికాస్త గట్టిగానే. తుళ్లిపడి చేతిలో బీడీని విసిరేశాడు జోగయ్య.

"అన్నగారూ, పిల్లలు కలదాన్ని, మరో దిక్కూ దివాణం లేనిదాన్ని. మా నోటి కూడు పడగొట్టొద్దు" అంది చేతులు జోడించి దీనంగా.

కింది నుంచి మీది వరకూ రాజేశ్వరిని అసహనంగా చూశాడు జోగయ్య.

ఆ ముసలాడు నారాయణ పంతులు హయాంలో వాయనాలను ఈవిడే కదా అందుకునేది. ఏ అభ్యంగన స్నాన మంత్రమో చెప్పి పావలా, అర్ధా సంపాదించడం తప్ప ఈవిడ కొచ్చినంత ఆదాయం కూడా తనకొచ్చేది కాదు.

"వీలుపడదు, దమయంతికి మాటిచ్చేశాను" అన్నాడు ముఖం తిప్పుకుంటూ.

"అలా అంటే ఎలా బాబూ పిల్లలూ నేనూ ఆకలితో మాడి చచ్చిపోతాం" రాజేశ్వరి మాట వినిపించుకోకుండానే తుండు దులిపి భుజం మీద వేసుకుంటూ వెళ్లిపోయాడు జోగయ్య.

ప్రాణం హరించిపోయినట్టయి జోగయ్య నిర్లక్ష్యానికి సిగ్గుతో సగం చచ్చిపోయి అక్కడే కూలబడి పోయింది రాజేశ్వరి. ఆమె కళ్ళ ముందు ఆకల్తో అలమటిస్తున్న నలుగురూ పిల్లలూ కనిపిస్తున్నారు. ఇకమీద ఆ నోరు లేని పసివాళ్లనెలా పెంచాలి? ఎక్కడ తల దాచుకోవాలి?

అవతల జోగయ్య గొంతు పెంచి ఆవాహన మంత్రం పఠిస్తున్నాడు. మంత్రాలన్నీ బాగా చదివి చాలా గొప్పగా నడుపుతాడు కార్యక్రమం అనిపించుకోవాలని కాబోలు గంటలు గంటలు నడిపిస్తున్నాడు పూజని.

అంతా ముగిసేసరికి బాగా ఎండెక్కింది. చేటలోని వాయనంతో పాటు తన వంతు తాంబూలంలోని డబ్బుని కూడా ఆ పిల్ల సంచీలోనే వేస్తూ కళ్ళు చికిలించి నవ్వుతున్నాడు జోగయ్య.

రాజేశ్వరి చిరిగిన చీరకొంగుల్లో ఎవరో పదిపైసల నాణెం విసిరి ముందుకి నడిచేరు. తుళ్లిపడింది రాజేశ్వరి. సిగ్గుతో చీరకొంగు నిండుగా కప్పుకోడానికి ప్రయత్నిస్తూ అన్యమనస్కంగా లేచి నడక మొదలెట్టింది.

కొత్త బ్రిడ్జి మలుపు దగ్గర ఏదో కారు దూసుకుపోతూ చెవులు చిల్లు పడేలా వేసిన హారన్‌కి ఉలిక్కిపడి పైకి చూసింది.

అక్కడ నిలబెట్టిన సినిమా హోర్డింగ్ మీద జున్ను ముక్కలాంటి పిల్లొకత్తె అర్ధనగ్నంగా అందాల్ని ప్రదర్శిస్తూ నాలుక బయటపెట్టి వెక్కిరిస్తోంది.

ఎవర్ని?

ఈ లోకాన్నా? తనలాంటి నిర్భాగ్యుల్నా?

# Ram Kolluri CFP

A fee based portfolio manager, offers:

Objective investment advise
Low-risk portfolios & competitive returns
A strong & successful track record
Suitable for pension plans & personal portfolios
Free initial consultation & portfolio review

1-800-637-9955

Individual Asset Planning Corporation
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540



## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

बैंक ऑफ़ इंडिया **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# నారద నారీయం

— పాలాని సోమరాజు
Sriharikota, AP, India

ప్రపంచంలో ఉన్న ఆడవాళ్లందరూ ఏకమయ్యారు.

ఎందుకంటే?

స్త్రీకి అన్యాయం జరిగిపోతున్నది.

తరతరాలనించీ మగాడు స్త్రీని ఎక్స్‌ప్లాయిట్ చేస్తూనేవున్నాడు.

అదింక ఒక్క క్షణం కూడ కొనసాగడానికి వీల్లేదు.

ప్రతిఘటించాలి!

విప్లవం లేవదీయాలి!

అందుకని,

భూగోళ నారీజన విప్లవ సంఘం ఏర్పడింది.

అఖిల ప్రపంచ ఆడవాళ్ళ మహాసభ జరిగింది.

సభ కొన్ని నిర్ణయాలు తీసుకున్నది.

తక్షణం ఆ నిర్ణయాలు అమలులోకొచ్చాయి.

ఫలితంగా ఆడవాళ్ళు మగాళ్ళతో అన్ని సంబంధాలు తెంచేసుకున్నారు. ఆడవాళ్ళు తమకోసం ప్రత్యేక కాలనీలు నిర్మించుకున్నారు. మగవాసన తగలకుండా జాగ్రత్త పడ్డారు. ఇంతవరకు వాళ్ళ ఉద్యమం యుద్ధ ప్రాతిపదిక మీద సక్రమంగా జరిగింది.

వచ్చిన చిక్కల్లా ఈ విషయం బ్రహ్మదేవుడికి తెలిసింది. ఆయనగారి బి.పి. సడన్‌గా రెయిజయింది. ఆయనకు మతిపోయినంత పనికూడా అయింది. సరస్వతీదేవితో ఈ విషయం గురించి మాట్లాడదామనుకున్నారు. కాని సరస్వతీదేవి కూడా ఆడదే కదా! అందుకని ఆ ప్రయత్నం మానుకున్నారు.

ఇంతకీ బ్రహ్మగారికెందుకు ఇంత ఆందోళన?

మగవాసన తగలకుండా ఆడవాళ్ళు వాళ్ళ మానాన్న వాళ్ళు బతుకుతామంటే ఈయనగారికెందుకు ఇంత కంగారు?

అక్కడా ఉందండోయ్ చిన్న కిటుకు!

బ్రహ్మగారేం వెర్రిబాగులవాడు కాదు!

మనకి వందేళ్ళంటే ఆయనగారి కేలండర్లో ఒక్కరోజు. ఆయన తన లెక్కప్రకారం ఒక్కరోజు ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసేడనుకోండి. ఈ భూమ్మీద నర సంగ్రహం ఏమన్నా మిగుల్తుందాండి?

అమ్మ!

అందుకనే బ్రహ్మగారు అంత గంగిరెత్తిపోతూంట!

ఇట్లాంటి అత్యవసర సమయాల్లో దేవుళ్ళకి నారదుడు గుర్తుకొస్తాడు. బ్రహ్మదే- వుడికీ ఇప్పుడు నారదుడు గుర్తుకొచ్చేడు. తక్షణం తన దగ్గరకు రావలసిందిగా ఆదేశం పంపారు.

"నారాయణ! నారాయణ!" అనుకుంటూ నారదుడు ఫ్లైట్లో నించున్నఫళంగా వచ్చేసేడు.

విషయమంతా చెప్పి తన ఎమిసరీగా నారదుణ్ణి భూగోళ నారీజన విప్లవ సంఘంతో సంప్రదింపులకోసం పంపించేరు.

"నువ్వూ మగాడివే. నీతో సంప్రదించం. గో" అన్నారు స్త్రీజనం.

"నేను ప్రస్తుతం బ్రహ్మచారిని. (ఒకప్పుడు సంసారం వెలగబెట్టాడు కాబట్టి) నాకు దేవతాస్త్రీల ప్రయివేటు అంత పురాల్లోకి కూడ ఎస్కార్టు లేకుండా ప్రవేశముంటుంది. మీకా భయమేమీ అక్కర్లేదు" అని అవీ ఇవీ చెప్పి వాళ్లని ఒప్పించేసరికి నారదుడి కాళ్ళ తిమ్మెర్లు తలదాకా ఎగబ్రాకాయి.

"కమ్ టు ది పాయింట్" అన్నట్టుగా వాళ్ళ డిమాండ్స్ లిష్టు నారదుడికి చూపించేరు.

డిమాండ్సు

1. మగాడు వంట చెయ్యాలి.
2. మగాడికి పెళ్ళికావాలంటే ఆడవారికి వధుకట్నమివ్వాలి.
3. మగాడే నీళ్ళు పోసుకుని పిల్లల్ని కనాలి.
4. .................

ఇలా సాగినయ్ వాళ్ళ కోరికలు. వీటన్నటిలో ఏది అమలు జరక్కపోయినా నువ్వు మళ్ళీ మా ముఖం చూడక్కర్లేదని నిక్కచ్చిగా చెప్పేసేరు.

నారదుడికి ఇంక మాట్లాడేందుకు అవకాశం ఏముంది? అంచేత రిటర్న్ ఫ్లయి- ట్‌లో డిమాండ్స్ లిష్టుతో సహా తిన్నగా బ్రహ్మలోకం చేరుకున్నాడు.

జరిగిందంతా విన్నవించుకుని ఆ డిమాండ్సు లిష్టుని బ్రహ్మగారి ముందుంచేడు.

" డిమాండ్సు మరీ ఘోరంగా వున్నాయి.ఒప్పకోవడం ఏమాత్రం కుదరదు." అన్నారు బ్రహ్మగారు.

అయితే నారదుడి బుర్రలో ఏదో తళుక్కుమంది. వెంటనే బ్రహ్మదేవుడి చెవిలో ఏదో ఊది, " వై నాట్ వుయ్ ఎక్స్‌పెరిమెంటిట్ ఆన్ ఎ ట్రయల్ బేసిస్" అన్నాడు.

బ్రహ్మదేవుడికి నారదుడు చెప్పిందాంట్లో కూడా పాయింటుందనిపించింది.

భూగోళ నారీజన విప్లవ సంఘం వాళ్ళ డిమాండ్సన్నిటిని ఒప్పకుని వాటిని తక్షణం అమలు జరిపించేశారు బ్రహ్మగారు.

దాని ప్రకారం మగాళ్ళే వంటచెయ్యడం మొదలెట్టారు. వరుడు వధువుకి వధు- కట్నం ఇస్తున్నాడు. మగాళ్ళే గర్భవంతులై పిల్లల్ని కంటున్నారు........

బ్రహ్మదేవుడి కేలండర్లో మరో రోజు జరిగిపోయింది. అంటే భూగోళంలో వందేళ్ళు అయిపోయినట్టేగా మరి!

భూలోకంలో పరిస్థితులెట్లావున్నాయో చూసి రమ్మని నారదుణ్ణి పంపించేరు.

ఇక భూలోకంలో ఏం జరుగుతుందయ్యా అంటే---------

భూగోళ నారీజన విప్లవసంఘం మళ్ళీ మీటయ్యారు. ఈసారి వాళ్ళ చర్చనీ- యాంశం పెక్యూలియర్‌గా వుంది.

స్త్రీ సహజంగా తాను అందంగా వుండాలని కోరుకుంటుంది.

కాని గత వందేళ్ళలో జరిగిన మార్పుల వల్ల గాబోలు ప్రపంచంలో ఉన్న ఆడవాళ్ళందరికి వంటినిండా రోమాలు మొలిచినయ్. శరీరంలో మృదుత్వం పోయి మొరటుదనం చోటుచేసుకుంది. చాలామంది ఆడాళ్ళకి బట్టతలలు కూడా వచ్చేసినాయ్.

ఇది ఆడవాళ్ళకి అవమానకరంగా వుంది.

అంతకంటే నొప్పించే విషయమేమిటంటే –

మగాళ్ళు చాలా అందంగా నాజూగ్గా తయారయ్యారు. వాళ్ళ శరీరం మృదువుగా తయారయి, ఆకృతిలో అందం చోటు చేసుకుని, నడకలో నాట్యం తాండవిస్తున్నది.

నారదుడు ఇదంతా చూసి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ఏమీ ఎరుగనివాడిలా "నారాయణ! నారాయణ!" అనుకుంటూ సభ ప్రక్కగా నడిచి వెళ్ళిపోతున్నాడు.

నారీజనం నారదుణ్ణి చూశారు.

కాలు క్రింద పెట్టనక్కర్లేకుండా అతన్ని అమాంతం మోసుకుపోయి స్టేజి మీద నుంచోబెట్టారు.

" ఎందుకిలా జరిగింది?" అని ప్రశ్నించారు.

" మీరు కావాలనుకున్నట్టే జరిగింది" అన్నాడు.

" మా అందాన్ని మగాళ్ళకెందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు?" తిరుగు ప్రశ్న.

" అది ప్రకృతి సిద్ధం. మేమేం చెయ్యగలం?" అన్నాడు నారదుడు.

" అయితే మా ఒరిజినల్ స్టేటస్ మాకు వచ్చేటట్టు చూడండి" అన్నారు నారీజనం ఏక కంఠంతో.

" ప్రయత్నిస్తాను" అని నారదుడు బ్రహ్మలోకం చేరుకున్నాడు సూపర్‌సానిక్ ఫ్లయిట్‌లో.

ఆడవాళ్ళ పూర్వపు స్థితిగతులు వాళ్ళకి వచ్చేటట్టు చేసేసారు బ్రహ్మదేవుడుగారు.

ఆడవాళ్ళలో అందంగా కనపడాలనే తపన ఉంటుందని, స్త్రీ దేన్నయినా త్యాగం చేస్తుందిగానీ, అందాన్ని మాత్రం త్యాగం చెయ్యడానికి ఒప్పకోదని తెలిసిన నారదుడు ఈ రాజకీయం ప్లే చేసి బ్రహ్మగారి కష్టాలు గట్టెక్కించాడు.

బ్రహ్మదేవుడు నారదుడి తెలివికి సంతోషించి, సురాపాన పార్టీ ఇప్పించడానికి దేవతల నైన్‌స్టార్ రెష్టారెంట్‌కి సరస్వతీదేవికి తెలీకుండా అతణ్ణి తీసుకుపోయేరు.

************



# ఆరుద్ర – " సాహిత్యమే జీవితము – జీవితమే సాహిత్యము "

– పార్వతి, Passaic, NJ

(3)

## సినీవాలిని కాంచిన ఆరుద్ర

ఆరుద్ర దృష్టిలో 'ప్రతి మానవుడు ఒక చక్రధరుడు'; 'ప్రతి ఒక్కడు నిటలాక్షి'; అతని ప్రయోగాత్మక సాహిత్య సర్వం 'నిఖిల ప్రజలకు నైవేద్యం' అందుకే ఒక మధ్యతరగతి కథానాయకుని కథను 'సినీవాలి' లో ఆవిష్కరించారు. ఆధునిక నగరాలు, వాటి దిగజారిపోయిన నైతికస్థాయి విశిష్టంగా, అధునాతనంగా ఈ కావ్యంలో చిత్రించారు. ఆధునిక నగర వర్ణన చేసినవారిలో పఠాభి, నారాయణబాబు మొదలగువారున్నారు. కానీ వీరు నగరంలోని కల్మషాన్ని మాత్రమే వెలికితీసి కవితలు రచించారు. కాని, 'మందికోసం నడుం కట్టి, మంచికోసం కేక పెట్టిన' ఆరుద్ర విలక్షణంగా నగరాలలోని కుళ్ళును, దానితో పాటు మధ్యతరగతి వర్గం వారి ఆశలు, నిరాశలు, సంఘర్షణ, ఇతివృత్తంగా 'సినీవాలి' కావ్యం రాసారు.

ఇది ఐదాశ్వాసాల కావ్యం. ఇందలి కథానాయకుడు సూర్యుడు. ఆఫీస్ గుమాస్తా (ఎన్. జీ.వో) కథానాయిక ఊహాసుందరి.

'అసమర్థుని పాలనలా అంధకారం ఆవహించిన నగరం' ఒక 'ఆవేదనా శిశిరం'.
'శ్రీమంతుణ్ని ప్రేమించడానికి
ఆశపడుతుంది ఆధునిక నగరం'

'ఆడదాని మీసాల్లాగ
అసందర్భంగా మొలిచిన పేటలతో'

కళాశాల నుండి అడుగు బైటపెట్టిన సూర్యుని, నగరం ఆహ్వానించింది. 'కాలే కడుపుతో, కన్నీళ్ళపై స్వారీ చేస్తూ పేవ్‌మెంట్ మీద పడుకోడానికి, పెద్దదైన సంస్కారం చేతబట్టుకొని, స్వగతంతో సతమతమయ్యాడు.' 'ఈ నగర యామిని' అతని పాలిటి 'బోను తెరిస్తే నోరు తెరిచే పెద్దపులి' అయింది. అక్కడ ధనానికి తప్ప, ప్రేమకు, ఆదరణకు తావేలేదు.

'పట్టాలి ఎవరికి వారే, పాడుకోవాలి లోలోపల చేదుపాట' అనుకునే 'చంచల' 'చపల' ల మాటలు వింటాడు. ఈ పాపాల సరస్సులో ఆనందంగా కారు చౌకగా లభిస్తుంది. రోజా దోపిడీ చెయ్యబడుతున్న సామాన్య ప్రజ భయం మరిచిపోవడంకోసం అక్కడకు చేరుకుంటుంటారు.

'వాలిపోయిన మిథ్యా సంధ్యలో' సూర్యుని హృదయం క్షోభించి
ఎంత పతనం, ఎంత పతనం;
భవిష్యత్తుని లాలించవలసినవారు
వర్తమానాన్ని పాలించవలసినవారు
యువకులు, జాతి వెన్నెముకలు
వెర్రి తలలు వేస్తు.......
క్షణిక భోగ పరాయణులవుతున్నారు'.

ఈ సంఘర్షణలో నలిగే సూర్యుని జీవితంలో 'సౌఖ్యం వాంఛనీయమైన, సౌఖ్యమే జీవితం కాదు' అంటూ శాంతి ఊరడిస్తుంది. కాని ఆ తర్వాత రాజకీయం మత్తులో పడబోయి

'ఆ తీవ్ర నినాదాలు తిరగేసి తొడిగి
వ్రయ్యలైన హృదయంతో
ఘాండ్రించుచున్న వ్యాఘ్రం

(నగరం) బారినుండి సంజె చీకటివంటి స్వగ్రామ పంజరంలోకి పరుగెత్తిపోయాడు.' తండ్రి సూర్యుని 'నీ జీవిత ప్రవాహానికి పెళ్ళిమనే ఆనకట్ట అవసరం' అంటూ పెళ్ళిచేసుకోమనడం, పెళ్ళిచూపుల్లో అతివల విపరీతపు కోర్కెలు విని పెళ్ళి చేసుకోకుండా తన ఊహాసుందరిని వరించి బోలెడన్ని ఆశలతో, ఆర్థికంగా స్థిరపడడానికి 'బొగ్గుపులుసుల గాలుల బోను' లోకి 'సర్కస్ జంతువు' లా పున: ప్రవేశం చేస్తాడు. చిన్న ఉద్యోగంలో ఇరుక్కుపోతాడు. పెళ్ళి చేసుకొన్నాడు. ఆ తర్వాత 'అతని సంతోషాల చిలుకలెగిరి పోయాయి. ఇక్కట్ల గబ్బిలాలు ఇంట్లో స్థిరపడ్డాయి. పదేళ్ళలో పాతికేళ్ళు గడిచాయి'. ఎపుడూ భగవంతుని తలవనివాడు, వెదికినా భగవంతుని చిరునామా దొరకలేదు'. ఇంట్లో రోగిష్టి భార్య,

బలవంతుని సామ్రాజ్యం
చిరకాలం జరుగుతుందా
బలవంతుడే భగవంతుడా
ధనవంతుడే భగవంతుడా?

అంటూ వికల్పమనస్కుడై, శాంతి, విశ్రాంతి నశించి, మధ్యతరగతి సూర్యారావు క్లార్కు కలల్లో 'ఆగర్భ శ్రీమంతుడైనట్లు' కల కంటాడు. కల చెదరి వాస్తవం విషాదం కాగా, ఉద్యోగం ఊడిన సూర్యారావు ఆత్మహత్యా ప్రయత్నం చేస్తాడు.

అయితే ఈ కావ్యం ముగింపు వాచ్యంగా లేదు. కె.వి.రమణారెడ్డి గారి (కవిపుంగవుల వ్యాసం) అభిప్రాయంలో ఈ కావ్యం విషాదాంతం. కాని లగడపాటి సంగయ్యగారు (ఆరుద్ర జీవితం – రచన, సమగ్ర పరిశీలన)... కాలం తాడు మూడు పేటలుగా– అంటే భూతభవిష్యద్వర్తమాన కాలాలు. భవిష్యత్తు మీద ఆశ గురించి, పిల్లల భవిష్యత్తు గురించి తాను బ్రతకాలనుకున్నాడు. పిల్లలే అతనికి ఆశాకిరణాలు...అని వ్యాఖ్యానించారు.

కిరణాలను ఆర్పేసి
కిటికీలను వేసి, దీపం తగ్గించేసి
ఎన్.జీ.వో. సూర్యుడు
ఏమిటి చేస్తున్నాడు? ఏమిటి చూస్తున్నాడు?
దూలం క్రింద వేలాడే
కాలం తాడు మూడుపేటలుగా ఏల నేస్తున్నాడు?
..............................
పోలీసులకు దొరికితే ముప్పు
అనికూడా అనుకుంటున్నాడు. ఆరుద్రగారి మాటలలో ఆశాభావం:
సమకాలిక జీవన విభావరిలో
తమస్సులు ఘనీభవించి నాయనుకోడం తప్ప
అతి సన్నని వెలుగురేక లేదనుకోడం తప్ప

ఎన్.జీ.వో. సూర్యునిగాథ విషాదంలో కొట్టుమిట్టాడినను ఈ నిరాశలాంటి అమావాస్యలో వెలుగులాంటి ఆశ జనించడం తప్పక జరుగుతుంది. ఈ కావ్యం పేరులోనే ఈ విషయాన్ని సూచించారు ఆరుద్ర. 'సినీవాలి' అనగా చంద్రకళ కనిపించు అమావాస్య అని అర్థము.

ఈ కావ్యం పద్యంలో సాగిన నాటకం. ఇందలి చంచల, చపల, శాంతి, తండ్రి, శ్రీమంతుడు పాత్రలు. తండ్రీకొడుకుల సంభాషణ నాటకాన్ని తలపింపజేస్తున్నాయి. మధ్య మధ్య వచనం రచించి చంపూ కావ్యధోరణిలో కూడా కావ్యాన్ని నడిపించారు.

ఆధునికంగా సాగిన ఇందలి వర్ణనలు –

జీవితం రేడియో సెట్టుకి
భర్త ఏరియల్, భార్య ఎర్త్
మా అబ్బాయి జీవితం పజిల్ కి
మీ అమ్మాయి కీ సొల్యూషన్
మీ అమ్మాయి కళ్యాణ విద్యుద్దీపానికి
మా అబ్బాయి స్విచ్చి.

ఇంగ్లీషు కవిత్వంలో ఇలియట్, ఎజ్రా పౌండ్ ఆధునికంగా నగ వర్ణన చేసి దిగజారిపోయిన నగరాలస్థాయిని నవ్యంగా చిత్రీకరించారు. ఆరుద్ర నగర వర్ణనలో వారి ప్రభావం కనిపిస్తుంది.

ఆల్‌జీబ్రాలాగ నక్షత్రాలు
నగం నీలి నైలాను చీరల తారు రోడ్లు ధరించాలి.
నగరం కుడికంట్లో పుసి, మలికంట్లో మసి

తెలుగులో ఆధునికంగా నగరవర్ణన చేసిన పఠాభి, నారాయణబాబుల ప్రభావం కూడా ఈ కావ్యంలో కనిపిస్తుంది.

ఈ కావ్యం మొదట్లో సాహిత్యోపనిషత్తులో ఆరుద్ర కవిత్వంపై తన అభిప్రాయాలు రాసారు.

ఏమిటి చెప్పడం, ఎలా చెప్పడం
అనేవి రెండు చక్రాలు.
........................
ఎప్పటికైన మానవ పథికులు చేరుకునే

From the President......

Dear Member/Guest:

Let me start this note with my congratulations to the all the individuals who, with a strong determination, finally achieved the temple and cultural center in Bridgewater, New Jersey. They celebrated its inaugural function on Feb. 29 - Mar. 1 with poojas and some discussions of community activities. I could not count but certainly the function attracted several hundreds and went very smoothly. A number of TFAS members took active part in this project, and in particular, our life members Ramakrishna Chalikonda, Sankara Rao Polepalli, Murali Gavini, Naidu Pothuri, and Prasada Rao Yarlagadda took the lead role in this effort. Of course, their wives and children also worked very hard along with them (often without their names appearing in the publicity material!)

As I mentioned in my February note, TFAS has an obvious interest in the "cultural center" part of the project and the associated community and youth activities being planned. We have already scheduled Trimurthy Day at the cultural center on March 14 and hope to see you there.

On April 4, we are planning the Ugadi function at the New Brunswick High School with dinner, a short business meeting, and entertainment. You will be receiving the flyer around March 20. Something special at Ugadi this time is that the April 1992 issue of Telugu Jyothi will be the 100th issue, and we will be celebrating this event too.

Some of you have attended the "Get-together" in New York on February 9. It was planned exclusively by our New York members and well-attended. Sri V.V.S. Subba Rao from the office of the Consulate General of India, New York and his wife Srimati Sarada were the Chief guests. Both of them made brief remarks and appreciated seeing the large number of Telugu members and the cultural program we planned.

The program started with my welcome and introduction of the new trustees. Then the MC Mahesh Saladi, who was the TFAS Vice President for four years, took over. The first item was a song by Kumari Vishnu Vandana, followed by a dance by Kumari Paruchuri Praveena. Then Ambati Prabhakar played light music on his synthesizer. Prashant Kocherlakota followed with mono-acting as Duryodhana in Maya Sabha. Mahesh Ammanamanchi played then followed with monoaction as N.T. Rama Rao. Then there was the hilarious play "Cinema Cinema" with Manikonda Chalapathi, Nagesh Yadavalli, Karuna Chimmiri, Lakshmi Rao, Kapila Murali and Karuna Bhamidipati, and directed by Nagesh.
We finally had the main drama "Wrong Number" with Dama Venkaiah, Manikonda Chalapathi, Nagesh Yadavalli, Mahesh Saladi and Shiva Kumar and directed by Nagesh again.

Srimati Sarada distributed TFAS mementoes to the participants in the program. After the program everybody enjoyed a social hour with snacks and coffee. Thanks for the donations from Sam & Raj (Nitin Ohra), Jewels India (Prakash), Mandava Nageswara Rao, Nuli Balakrishna, Tipirneni Tirumala Rao, Dama Venkaiah, Jonnada Family to help meet the expenses on that day. We also appreciate the help of a number of volunteers, in particular Mukkavalli Samanthakamani, Murali and Dharma Rao. Of course, as usual Kidambi Raghunath took care of the audio arrangements.

A reminder....if you are an annual member, please note the expiry date on your address label. We would appreciate your prompt renewal, or even better, your conversion to a life membership if your membership has expired. Please use the membership form provided in this issue for your renewal. If you received a complimentary copy, please consider becoming a member.

Murty P. Bhavaraju
President-TFAS

---

గొప్ప విశ్రాంతి మందిరం. (ఆరుద్ర - 20వ పేజీ నుండి)

......................

పండితులు పాతగోతిలో పడినపుడు
పామరులు ఊరుకోరు
కట్టుకుంటారు కావలసిన పాట.

..........................

కావ్యం ఏదైన కనీసం ఒక రిక్వైమెంట్
కావాలి కవిత హృదయానికి నరిష్మెంట్
కారాదు ఏనాడు మెదడుకి పనిష్మెంట్

ఈ అభిప్రాయాలు సర్వకాలీనము.

గమనిక: శ్రీ కాటూరి వేంకటేశ్వరరావు గారు ఒక సందర్భంలో ఆరుద్రగారు సినీవాలి రచించారు, అని పొరపాటున అన్నారు. ఆయన వాక్కు వ్యర్థము కాకుండ ఆరుద్ర 'సినీవాలి' కావ్యాన్ని అతి సమర్థవంతంగా రచించారు.

## ఇంటింటా ఆరుద్ర

త్వమేవాహమ్, సినీవాలి, మరెన్నో గేయాలు ఉన్నత స్థాయిలో రచించిన ఆరుద్ర సరళంగా, సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఇంటింటా ప్రతిధ్వనించే 'ఇంటింటి పజ్యాలు' రచించారు. ఈ పజ్యాలలో కూడా మధ్యతరగతి మానవుడే మకుటధారి. మార్క్స్ చెప్పినట్లు ఏ విప్లవం విజయవంతం కావాలన్నా మధ్యతరగతి వర్గంలో చైతన్యం రావలసిన అవసరం చాలా ఉంటుంది. ఈ వర్గం వారి భేషజాలు, ఆచారాలు, ఆశలు, ఆలోచనలు అద్దంలో చూపినట్లు ఆరుద్ర రచించారు. ఇందులో అధిక్షేపం, హాస్యం సమపాళ్ళలో ఉండడంవలన చదువరులకు ఉత్సాహం కలగడం తథ్యం.

ఓ నాన్న సమస్య—


మాటవరసకి మా ఇంట్లో నేనూ యజమాన్నే
మా అమ్మాయిలందర్నీ నేను ప్రేమించే నాన్నే
పేరుకైన చెల్లదు నా యొక్క పెత్తనం
ఊరికే వస్తుందా నాకు ఉడుకుమోత్తనం
స్కూలుకెళ్ళే పిల్లలే చెయ్యాలి ముందు స్నానం

.........................

నాన్నకి సమయానికి దొరకని వస్తువులు ఎవ్వన
అమ్మాయిలు హడావుడిగా వాడిన తలనూనె – ఆ దువ్వెన.
మధ్య తరగతి ఎకనామిక్స్‌లో తమాషా:
పండక్కి అందరికీ అన్నీ కొనాలా? ఔను
కడసారిదానికి ఖరీదైన వెల్వెట్ గౌను
రెండోదానికి జరీ ఉన్న పట్టు పరికిణీ
మొదటి పిల్లలకు ముచ్చటైన నైలాన్వోణీ
భార్యారత్నానికి కంచి పట్టుచీర
నాన్నగారికి చాలు వంకాయకూర.

(ఇంకా వుంది)


When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Agra
Jaipur
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bhubaneswar
Puri
Bombay
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City
State
Zip
Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855



# ఆస్తి

-గరిగిపాటి అరుణకుమార్

స్థలం: త్రీస్టార్ హోటల్, బంజారా. సమయం, ఉదయం తొమ్మిది గంటలు. మూడు సంవత్సరాల నుండి ప్రతి ఆది వారం ఈ టైమ్‌లో ఇక్కడ వీళ్ళి ద్దరూ కలుసుకుంటున్నారు.

"వచ్చినప్పటి నుంచి చూస్తున్నాను, నేనే మాట్లాడుతున్నాను తప్ప నువు మాట్లాడవేం? రాన్రాను నువు మరీ ఇలా తయారవుతున్నా వేమిటి. కారణం ఏమిటసలు?" రేఖ అడిగింది.

"అలాంటి దేం లేదు. చెప్పు. ఆపకుండా, ఎంత సేపు మాట్లాడమంటావ్?" అన్నాడు ఆనంద్.

"హాస్యాలొద్దు, ఇంక లాభం లేదు. చెప్పు ఇంకా ఎంతకాలం వుంది నీ చదువు?"

" ఎనిమిది నెలలు కాలేజ్ ప్లస్ ఒక.సంవత్సరం హౌస్ సర్జన్ మొత్తం ఇరవయి నెలలు."

"మరి ఎమ్మెస్?"

"తర్వాత ఆలోచిద్దాం. అన్నట్టు మా నాన్న గారికి ట్రాన్స్ఫర్ అవ్వచ్చు ఈ జూన్‌లో."

"మరి నువ్వెక్కడ వుంటావ్, హాస్టల్‌లోకి మారతావా?"

"లేదు మీ ఇంట్లోకి"

"నిజమే?" నవ్వుతూ అడిగింది.

"కాదులే గానీ, మా ఇంట్లోనే మేడమీద వుంటాను. కింద అద్దెకిచ్చేస్తారట."

"మరి భోజనం?" అడిగింది.

"ఇంకా ఆలోచించలేదా విషయం గురించి."

ఇంతలో స్టీవార్డ్ వచ్చాడు మెనూతో.

ఆనంద్ వాళ్ళింటి పక్కన. మూడు సంవత్సరాల క్రితం వరకు రేఖావాళ్ళూ అద్దెకుండే వారు. తర్వాత వాళ్ల సొంత ఇల్లు కట్టించి అందులోకి మారిపోయారు.

* * *

గురువారం మధ్యాహ్నం లంచ్ అవర్‌లో మెడికల్ కాలేజ్ క్యాంటీన్ కోలాహలంగా వుంది. ఆ టేబుల్ చుట్టూ ఆనంద్, ఆనంద్ క్లాస్‌మేట్ మధు, వీళ్ళు కాక మరి ముగ్గురూ కూర్చుని వున్నారు. ఆ మిగతా ముగ్గురూమధుకి ఫ్రెండ్స్. వాళ్ళు ఆనంద్ మధూలకు ఒక సంవత్సరం సీనియర్లు ప్రస్తుతం వాళ్ళు హౌస్ సర్జన్లు. ఆ ముగ్గుర్లో చెప్పుకో తగ్గ వ్యక్తి కిరణ్. క్రిందటి సంవత్సరం అతడు ఆ కాలేజ్ ప్రెసిడెంట్ కూడా. ఏ విషయంపైనైనా అనర్గళంగా మాట్లాడగలడని ఆ కాలేజ్‌లో అతనికి పేరుంది.

మాటల మధ్యలో రాగింగ్ గురించి టాపిక్ వచ్చింది. కిరణ్ కాలేజ్‌లో జాయిన్ అయిన సంవత్సరంలో తన రాగింగ్ అనుభవాలు చెప్తూ,

"సుధామయీ, అగ్నిహోత్రి అని అప్పుడు ఫోర్తియర్ చదువుతూ వుండేవాళ్ళు. వాళ్ళకి రాడీ రంగమ్మ, రాణీరుద్రమ్మ అని జాయింట్‌గా పేర్లుండేవి. వాళ్ళే నన్ను రాగ్ చేసిన మొదటి చివరి ఆడవాళ్ళు. ఇప్పటికీ వాళ్ళ పేర్లు మన కాలేజిలో వినిపిస్తుంటాయి."

అప్పటికే మిగతా ఇద్దరు హౌస్ సర్జన్‌లకి మొహాల మీద చిరునవ్వు వచ్చేసింది. ఉత్సాహంగా ముందుకు వంగిన మధు.

"చెప్పండి, ఏం చేసేరో ఎలా చేసేరో?"

"మొదట చాలా సేపు తిక్క ప్రశ్నలేసారు, నువు ఇండియా ప్రైమ్మినిష్టరయితే ఏం చేస్తావ్, మీ తాతయ్యకి మీ నానమ్మ మీద ప్రేముందా, మీ తాతయ్యకి ఎంత మంది భార్యలూ లాంటివి. చివర్న అడిగారు, 'జెండర్' అంటే తెలుసా అని. తెలుసు అన్నాను. ఎన్ని రకాలు అని అడిగారు. నాల్గు రకాలని చెప్పాను. కామన్ జెండర్‌కి ఉదాహరణ చెప్పమన్నారు. ఫ్రెండ్, ఎనిమీ అని చెప్పాను. మాస్క్యులైన్ జెండర్‌కీ ఫెమినైన్ జెండర్‌కీ తేడా ఏమిటి? ఉదాహరణలతో చెప్పమన్నారు. ఉదాహరణలుగా మేన్ మరియు వుమెన్‌ను తీసుకోవచ్చని చెప్పి కొంచెం సేపు తటపటాయించాను. తేడాలు చెప్ప అన్నారు. ఫిజికల్ స్ట్రక్చర్‌లో తేడాలుంటాయి అన్నాను. కొంచెం ముందు కెళ్ళమన్నారు. 'ముందుకెళ్తే ఇబ్బంది అన్నాను. ఎవరికీ అన్నారు. నేను సైకాలజీలోనూ స్ట్రక్చర్‌లోనూ మరికొన్ని తేడాలు చెప్పాను. ఇంకా ముందు కెళ్ళమన్నారు. ఒక్కసారి బరస్టయ్యాను, ఇంకా ముందు కెళ్తే కడుపులవుతాయని. అంతే ఇద్దరూ ఫెయింట్ అయ్యారు" మధు గట్టిగా నవ్వాడు.

"ఏం మీకు నవ్వ లేదా" ఆనంద్‌కేసి చూసి అడిగేడు కిరణ్. చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు ఆనంద్.

"మీ ఫ్రెండ్ మంచి బిడియస్తుడనుకుం

టానే. అసలు ఇక్కడి కొచ్చింది మొదలు అసలతను మాట్లాడిందే లేదు.'' మధుతో అన్నాడు.

''అత్యవసరమనుకుంటే మాట్లాడతాడు. అదతని స్వభావం'' మధు చెప్పాడు.

''తక్కువ మాట్లాడే వాళ్ళంటే నాకిష్టం. నేనెప్పటికీ అలా వుండలేనేమో'' నవ్వేశాడు కిరణ్. తర్వాత టాపిక్ లంచగొండితనం మీదకు వెళ్ళింది.

''దేశం కాంట్రాక్టర్లకీ ఇంజనీర్లకీ, పొలిటీషియన్లకీ బలై పోతోంది. కనీసం పొలిటికల్ లీడర్స్‌కి కొంచెం జనం భయమైనా వుంటుంది. మిగతా వారికి ఆ భయమూలేదు. కనస్ట్రక్షన్ ఇంకా పూర్తిగా అవకముందే బిల్డింగ్ కూలిపోయినా అడిగే నాథుడు లేడు. మహా అయితే ట్రాన్స్‌ఫర్ చేయడమో కాంట్రాక్ట్ రద్దు చేయడమో చేస్తారు. అక్రమంగా సంపాదించని ఇంజనీర్లుగాని, కాంట్రాక్టర్‌లు గాని,మరెవరయినాగాని వందకో అయిదు మందుంటారా సంపాదించే అవకాశం వున్న వాళ్ళల్లో?''

''అందరూ కావాలని అలా అవ్వరు కదా? కొందరు వాళ్ళని అలా తయారు చేస్తారు. వత్తిడి తెచ్చో, మరో కారణం చేతో'' ఓ పాస్ పర్జన్ అన్నాడు.

''అదే నాన్‌సెన్స్. నేను లంచం తీసుకోను అంటే కాల్చి చంపుతారా? ఉద్యోగం తీసేస్తారా? ఒక వేళ, వేరెవరి బలవంతం మీదో లంచం తీసుకుంటున్నామూ అని అనుకుంటే అది ఇచ్చి తంగా ఆత్మవంచనే అవుతుంది. తప్పు ఎలా జరిగినా తప్పు తప్పే.మా వీధిలో పి.డబ్ల్యు.డిలో పని చేసే ఒకాయన వున్నాడు. కారు, ఇల్లు, ఇద్దరు కొడుకులకీ స్కూటర్లు, ఒకటనేమిటి సంపాదించనిది అంటూ ఏదీ లేదు. ఆయన ఉద్యోగంలో జాయిన్ అయిన కొత్తల్లో ఆఫీస్‌కి సైకిల్ మీద వెళ్ళే వాడట. ఇవన్నీ న్యాయమార్గంలో సంపాదించినవే అని అనుకోవాలా? అసలు మీ మెరికలో అక్రమంగా సంపాదించని ఇంజనీరు గాని, మరెవరైనా గాని, సంపాదించే అవకాశం వున్న వాళ్ళల్లో వున్నారా?

మచ్చుకి ఒక్కరైనా?''

''ఉన్నారు.'' మధు అన్నాడు.

''ఎవరు?''

''ఆనంద్ వాళ్ళ నాన్నగారు''

''ఈజిట్ ఆనంద్! మీ నాన్న గారేం జేస్తారు?''

''ఆర్ అండ్ బి లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు''

''పేరు?''

''బలరామ్‌గారు''

''ఎస్.బలరామ్‌?''

''అవును. మీకు తెలుసా మా నాన్నగారు?''

''మా పెద్ద బావగారు అదే ఆఫీస్‌లో జూనియర్ ఇంజనీరు'' ఈ మాటని, చటుక్కున మాట్లాడటం ఆపేసాడు కిరణ్. కొంచెంసేపటికి సర్దుకున్నాడు. ఆ తర్వాత సావుగంటకు మధూ, ఆనంద్‌లు క్లాస్‌కెళ్ళిపోయారు. ఆనంద్ అదోలా అయిపోయాడు. పిచ్చి పిచ్చి ఆలోచనలు మనసులో ముసురుతుండగా ఎప్పుడూ లేనిది, అవర్ ఎగ్గొట్టి ఇంటికెళ్ళిపోయాడు.

ఈ విషయంపై ఎక్కువగా ఆలోచించి పూర్తిగా అప్‌సెట్ అయి రాత్రికి జ్వరం తెచ్చుకున్నాడు. భోజనం చేయకుండా పడుకున్నాడు. బలరామ్‌గారు కొంచెం ఆలస్యంగా వచ్చారా రోజు. పార్టీ లేటయిందని వాళ్ళ అమ్మగారికి చెప్తుంటే అప్పుడే నిద్రపడుతోంది ఆనంద్‌కి.

ఆనంద్ ప్రొద్దున్న లేచేటప్పటికి ఇంకో డిగ్రీ టెంపరేచర్ పెరిగింది. అప్పటికే లేచిన బలరామ్‌గారు హాల్లో కాఫీ తాగుతూ పేపర్ చూస్తున్నారు. బ్రష్ చేసుకు వచ్చిన ఆనంద్ ఆయన ఎదురుగా సోఫాలో కూర్చున్నాడు. తను మాట్లాడాలనుకున్న విషయాన్ని ఎలా మొదలుపెట్టాలా అని ఆలోచిస్తున్న సమయంలో,

''ఎంతుంది టెంపరేచరిప్పుడు?'' అడిగే రాయన.

''వంద డిగ్రీలు'' అని కొంచెంసేపు తటపటాయించి

''నాన్నా'' పిలిచాడు.

ఆయన పేపరు క్రిందకు వాల్చి ఏమిటన్నట్లు చూసారు.

''తాతయ్య మీకు ఆస్తి ఎంతిచ్చారూ?'' అసందర్భమైన ఈ ప్రశ్నకు ఆయన కొంచెం ఆశ్చర్యంతో,

''ఏం? ఏమీ ఇవ్వలేదు''

''మరి ఈ ఇల్లూ, మన కారూ, హైదరాబాద్‌లో ఇల్లూ ఎలా వచ్చాయి?'' మొహంలోకి చూడకుండా అడిగేడు.

''సంపాదిస్తే.'' ఆయన కొంచెం విరాకుగా అన్నారు.

''ఎలా సంపాదిస్తే?''

''తిక్క ప్రశ్నలెయ్యకు, ఏమయింది నీకివాళ?''

''జ్వరం వచ్చింది. ఎలా సంపాదించేరివన్నీ?'' స్థిరంగా అడిగేడు.

''నోర్మూయి. నన్ను రెచ్చగొట్టకు, గెటవుట్''

''ఎలా సంపాదించారో చెప్పుకోలేని సంపాదన కదూ ఇది. నాకు తెలిసింది. అంతా తెలిసింది. ఈ సంపాదనతోనే అన్నం తిన్నాను, స్కూటరు, చదువు, షెట్రోలు, అన్నీ లంచం వల్లే వచ్చాయని నాకు తెలిసింది. ఇది తెలిసే తట్టుకోలేక పోతున్నాను.''

''ఏం తెలిసిందిరా నీకు వెధవా?'' ఆయన అరచిన అరుపుకి వంటింట్లో వున్న సావిత్రిగారు, బాత్‌రూమ్‌లో బ్రష్ చేస్తున్న సుమ హాల్లోకి చాలా వేగంగా వచ్చారు.

''ఏం తెలిసిందిరా నీకు. వెధవ్వాగుడు కట్టి పెట్టి ముందు లోపలికి నడు, నా ముందు నుండి వెళ్ళిపో'' మళ్ళీ అన్నారాయన:

''ఇవాళ అటో ఇటో తేలిపోవాల్సిందే?''

సావిత్రిగారు, సుమ అయోమయంగా, బొమ్మల్లా నిలబడి చూస్తున్నారు.

''ఏం తేలిపోవాలిరా, ఫో, ఇక్కడి నుండి కదులు ముందు.''

సోఫాలోంచి లేచి ముందుకు రాబోయేరు. సావిత్రిగారు బలరామ్‌గారి వద్దకు చేరుకుని ఆయన భుజం పట్టుకున్నారు. సుమ ఆశ్చర్యంతో చూస్తోంది.

''మీ ముందు నుండే కాదు. మీ ఇంటి నించే శాశ్వతంగా వెళ్ళిపోతున్నాను, మ్యూడోజుల్లో. ఈ మ్యూడోజుల్లో మన రెండు ఇళ్ళూ, కారు, నా స్కూటర్, డబ్బు ఇవన్నీ బయటకు వెళ్ళిపోవాలి. మనవి కాకుండా అయిపోవాలి. అలా అయితేనే నేనింట్లో వుండేది. లేదంటే వెళ్ళిపోతున్నాను.''

ఆయన చేయెత్తి ఏదో అనబోతుంటే-

''ఆగండి నన్ను మాట్లాడనివ్వండి. మీరు సంపాదించిన ఈ పాపపు ఆస్తిని వదులుకోని పక్షంలో, ఆ ఆస్తే మనం అందరం శిక్ష అనుభవించడానికి కారణమౌతుంది. నేను అమ్మకూ, సుమకూ దూరమై అనాథనైపోతాను. మీకూ, అమ్మకూ వుండీలేని కొడుకునౌతాను. అందుకే చెప్తున్నాను. ఆలోచించుకోండి. మీరు కష్టపడి సంపాదించింది వదులుకోమనటం లేదు. పాపాన్ని వదిలేయమంటున్నాను. బాగా ఆలోచించుకోండి. ఈ మ్యూడోజులూ ఏం చేస్తారో, ఏం నిర్ణయిస్తారో మీ ఇష్టం.''

నిశ్చేష్టులయ్యారు సుమ, సావిత్రిగారు.

''ఏంట్రా ఆలోచించుకునేది, ఆలోచించుకుని చేసేది! ఇప్పుడే చెప్తున్నాను. అవుట్, గెటవుట్ ఆఫ్ మై హౌస్, నాకు కొడుకే లేడనుకుంటాను.'' గట్టిగా అరిచారు.

''ఏమండీ'' సావిత్రిగారు చిన్నగా అరిచేరు.

''చూసావా సావిత్రీ. నాకే నీతులు చెప్పేటంత పెద్దవాడయిపోయాడు. సంస్కర్తననుకుంటున్నాడు. ఎవరి కోసం సంపాదిస్తున్నాననే ఇంగితం కూడా లేకుండా...'' ఆయన సోఫాలో కూలబడ్డారు.

ఆనంద్ పుస్తకాలు న్యూస్ పేపర్లో వేసి కడుతుంటే, ఆ గదిలోకి సుమ వచ్చింది. ఆమె యేడుస్తోంది.

''ఏంట్రా అన్నా ఇది. ఏమైందిరా నీకు?'' అని అడుగుతుంటే

''నువ్వీ విషయంలో తల దూర్చకమ్మా సుమా! అన్నట్లు నువ్వు నాకో మాటియ్యాలి. రెండు రోజులకి ఒకసారైనా నువ్వు నన్ను కలవాలి. కలిసి మాట్లాడాలి ఎక్కడైనా.సరేనా?'' ఆమె ఏడుస్తూనే వుంది.

''ఎల్లుండి సాయంత్రం మీ కాలేజ్‌కి వస్తాను. సరేనా?'' అన్నాడు. ఇంతలో వాళ్ళమ్మగారు వస్తూ, ''నువ్వెళ్ళిపోతే నేనింకా బ్రతికే వుంటాననుకుంటున్నావురా?'' ఆమె కళ్ళు ధారలు కట్టేవున్నాయి.

''అమ్మా, ఈ విషయం గురించి నన్ను వేధించకమ్మా. నీ కెప్పుడు చూడాలని వున్నా చెల్లితో కబురుపెట్టు. కనీసం వారానికొకసారైనా వస్తాను.''

పావుగంటకు హాస్టల్ దగ్గరున్నాడు. మధు అతన్ని రూమ్‌లోకి మనస్ఫూర్తిగా ఆహ్వానించాడు.

** ** **

ఆదివారం ఉదయం తొమ్మిది గంటల ముప్పై నిమిషాలు. అప్పటికి వాళ్ళు హోటల్‌లో కూర్చుని అరగంట దాటింది.

"ఏదో అయింది కదూ?" అడిగింది రేఖ.

"ఏమీ కాలేదు" ఆనంద్ అన్నాడు.

"లేదు. ఏదో అయింది."

"సరే అయింది. అదేమిటో చెప్పే ముందు నిన్ను కొన్ని ప్రశ్నలడుగుతాను. ఎందుకు, ఏమిటి, అని అడక్కుండా సూటిగా సమాధానం చెప్తావా?"

ఆమె ఏమీ మాట్లాడలేదు.

"నేనంటే నీకిష్టమేనా?"

ఆమె తలూపింది అవునన్నట్లుగా.

"తలూపితే నాకర్థం కాదు, నోటితో చెప్పు"

"ఇష్టమే"

"ఎంతిష్టం"

"నేనంటే నీకెంతో, అంత నిజంగా"

"నన్ను ప్రేమిస్తున్నావా అయితే"

"అంతే కదా మరి"

"పెళ్ళి చేసుకుంటావా?"

"ఎవర్ని? సరిగ్గా అడుగు."

"నన్ను"

"చేసుకుంటాను"

"ఎటువంటి పరిస్థితుల్లోనైనా చేసుకుంటావా?"

ఆమె మాట్లాడలేదు.

ఆమె మొహంలోకి చూసాడతడు. ఆమె తల పక్కకు తిప్పి వెంచా చేతిలోనికి తీసుకుని చిన్నగా శబ్దం చేసి, ఒక నిమిషం ఆగి అంది.

"ఈ ప్రశ్నకు సమాధానం ఇక్కడ చెప్పలేను. నేనోచోటికి రమ్మంటాను. అక్కడికొస్తే చెప్తాను"

"పద వెళ్దాం" లేవబోయాడు.

అతన్ని కూర్చోబెట్టి అతని జేబులో పెన్ను తీసి, టేబుల్‌పై వున్న పేపరొకటి తీసి పేపర్‌పై ఏదో వ్రాసి, పెన్ను, కాగితం అతని జేబులో పెట్టింది.

"ఊ... ఇప్పుడు చెప్పు అసలు విషయం. లేక ఇంకా ప్రశ్నలేమైనా వున్నాయా? ఆహా... తీయకది జేబులోంచి. తర్వాత చదువుకో"

క్యాంటీన్‌లో జరిగిన విషయం, ఇంట్లో గొడవా, తను మధు రూమ్‌లోకి మారిన విషయం చెప్పాడు. ఆమె మొహం అదో రకంగా అయిపోయింది.

"మరి డబ్బులు?" అడిగింది.

"ప్రస్తుతానికి మధు దగ్గర ఒక అయిదు వందలు వున్నాయి. ఇంటికి కావాలని రాస్తానన్నాడు. ఏదైనా చేయాలి, పార్ట్ టైమ్ జాబ్‌లాటిది"

ఆమె ఎడం కంటి నుండి నీటి చుక్క జారుతుండగా కనపడకుండా కర్చీఫ్‌తో నొక్కి పట్టి అంది.

"జాబా?"

"అవును. ఏం?" ఆమె మెడలో గొలుసు తీస్తోంది.

"ఆవేశపడకు. ఎందుకు గొలుసు తీస్తున్నావు?"

"చూడూ, నీకీ గొలుసు అప్పుగా ఇస్తున్నాను. అమ్మగా ఎంత వచ్చిందో రేపు నాకు నువ్వు చెప్పాలి. నీ కెంత డబ్బు ఖర్చు అవుతుందో స్టేటిస్టిక్స్ అన్నీ వేసి, ఇంకా అవసరమైతే అమ్మ నడిగి ఇస్తాను, తీసు కుంటాను అని మాట"

"రేఖా, అదీ..."

"ముందు మాట"

అతనేం మాట్లాడలేదు

"మాటివ్వు ప్లీస్. నువ్వు మాటివ్వకపోతే, నేనిక్కడ గట్టిగా ఏడ్చేస్తానేమో ప్లీస్ మాటివ్వు. నువ్వు చదువుకునేటప్పుడు ఉద్యోగం చెయ్యడం నా కిష్టం లేదు. అయినా అప్పే కదా"

"సరే" ఆమె చేతిలో చెయ్యి వేసి నొక్కాడు. ఆమె అతని చేతిని అలాగే గట్టిగా పట్టుకుంది.

*　　*　　*

రాత్రి పదకొండయింది. టేబుల్ లైట్ కాంతిలో ఆమె వ్రాసిన వాక్యాలు మళ్లీ చదువుతున్నాడు ఆనంద్.

*ప్రేమకూ, నిజమైన ప్రేమకూ తేడా చెప్పగలవా నువ్వు. నేనైతే చెప్పలేను. ఎందుకంటే నేనెప్పుడూ వీటి భేదం గురించి ఆలోచించలేదు. నా ప్రేమ గొప్పదని నేను చెప్పటం లేదు. నటన మాత్రం కాదని చెప్తున్నాను. ఎలాంటి పరిస్థితులలోనైనా పెళ్ళి చేసుకుంటావా? అని నువ్వు నీ కంట్రోల్‌లో లేని పరిస్థితులలో వుండి అడిగేవు అనుకుంటున్నాను. పరిస్థితులకు భయపడి పారిపోయే పిరికి వాళ్ళని నువ్వు పెళ్ళి చేసుకోవడానికి నిర్ణయించుకుంటావు అని అనుకుని నిన్ను నేను తక్కువ అంచనా వేయను. చూస్తాను – నువ్వు ఎంత క్లిష్ట పరిస్థితుల గురించి చెప్తావో, దానికి నా రియాక్షన్ ఎలా వుంటుందో! చూడు ఆనంద్ –*

*నీ గురించిన ఊహ మాత్రమే నాకు ఉత్తేజాన్నిస్తుంది. ఇంక నీతో కలిసి బతికే బతుకు మధురిమను నేను మాటల్లో చెప్పగలనా?*

*నీ*

*నేను*

బయట కాస్తున్న వెన్నెల కిటికీ లోంచి ఆనంద్ మీద పడి, అది గుండెల్లోకి పాకింది.

తలుపు కొడుతున్న చప్పుడు విని, ఉలిక్కిపడి లేచి తలుపు తీసాడు. బయట వాచ్‌మెన్ వున్నాడు.

"సార్. మీ కోసం ఎవరో వచ్చారు సార్ ఆడవాళ్ళు"

ఇంతలో మధూ లేచాడు. ముగ్గురూ కలిసి హాస్టల్ గేటు దగ్గరకు వచ్చారు. సుమ, పక్కింటి అమ్మాయి వున్నారు. ఆనంద్ మనసు కీడును శంకించింది. దగ్గరకు వెళ్తూనే

"ఏం జరిగిందమ్మా? ఇంత రాత్రి వేళ..."

"నాన్న గారికి ఏక్సిడెంట్ అయింది. హాస్పటల్‌లో వున్నారు" ఆమె ఏడుస్తూ చెప్తోంది. ఆనంద్ మెదడు ఆలోచించడం మానేసింది.

"ఇప్పుడెలా వుంది?" మధు అడిగాడు.

"ఆపరేషన్ చేస్తున్నారు. తొందరగా వెళ్దాం" ఆమె మాట్లాడలేక వెక్కుతోంది. మధు పరుగున వెళ్ళి రూమ్ లాక్ చేసుకొచ్చాడు. ఆనంద్‌కి అంతా అయోమయంగా వుంది.

*　　*　　*

ఆపరేషన్ అయిన తర్వాత డాక్టర్ ఆనంద్‌తో మాట్లాడాలన్నాడు.

"చూడండి, మీ నాన్నగారు బతకడం చాలా కష్టం. మా ప్రయత్నం మేం చేసాం. వెన్నెముకకూ, గుండెకూ బలంగా గాయాలయ్యాయి. స్పృహ రాకపోవచ్చు. వచ్చినా, రెండు మూడు గంటలకు మించి... ఐ ఆర్ వెరీ సారీ మిస్టర్ ఆనంద్" ఆయన గొంతులో బాధ ధ్వనించింది.

ఆక్సిడెంట్ విషయం ఇన్‌స్పెక్టర్ ఇలా చెప్పాడు.

'బలరామ్, వాళ్ళ సూపరింటెండెంట్ ఇంజనీరు కలిసి ఏలూరు నుండి వస్తుంటే, ఒకచోట రోడ్డు బాగా పాడైపోయింది. స్పీడ్‌లో వస్తున్నందువల్ల కంట్రోల్ తప్పి చెట్టుకి డాష్ ఇచ్చింది కారు. సూపరింటెండెంట్ గారి కాలు ఫ్రాక్చరయింది"

బలరామ్ గారు చనిపోయే పావు గంట ముందు ఆనంద్‌తో ఒంటరిగా మాట్లాడాలన్నారు.

"ఆనంద్, ఇందాక మేము వస్తున్న రోడ్డు సంవత్సరం క్రితం మా కొచ్చిన కన్‌సైన్‌మెంటే. నేనే దగ్గరుండి రోడ్డు వేయించాను. సంవత్సరం తిరక్కుండానే గోతులు పడిపోయిందది. నేను తీసుకున్న గోతిలో నేనే పడిపోయాను. నేను చనిపోతున్నందుకు బాధపడడం లేదు. ఇప్పుడు నువ్వు చెప్పినట్లే ఈ ఆస్తిని బయటకు పంపేయి. నా బాధేమిటో తెలుసా? నా చేతుల మీదుగా సంపాదించిన ఆస్తిని నా చేతుల మీదుగానే వదిలించుకోలేకపోయాను. పాపాన్ని మూట కట్టుకున్నాను. నీ కన్నా నా కది నిజంగా ఎక్కువనుకున్నావురా? అహంకారాన్ని చంపుకోలేకపోయాను రా. నీ ముందుతలవంచలేపోయాను. అర్థం చేసుకో" అని చేతులు పట్టుకుని దగ్గరకు తీసుకున్నారు.

"నాన్నా" అప్పుడేడ్చాడు ఆనంద్. హాస్పిటల్ కదిలిపోయింది. తర్వాత ఆయన పోయారు.

"హోటళ్లకి క్లబ్బులకి వెళ్లినప్పుడు ఎంతు ఖర్చయితే అంత బిల్లు చెల్లించమని నా ప్రేయసి డబ్బు నా చేతికిస్తుంది"

"నువ్వు చాలా అదృష్టవంతుడివిరా...!"

"ఇంటి దగ్గర్నుండి డబ్బులు రాగానే వడ్డీతోసహా మొత్తం కట్టేస్తాను. తాకట్టు పెట్టిన వస్తువుల్ని జాగ్రత్తగా తిరిగి ఇస్తుందామె" —చందు

